సంపుటం 13 సంచిక 171 రిజిస్టరు నెం- H 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

హైదరాబాదు 1—7—1960 శుక్రవారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ. 4 పేజీలు 7 నయాపైసలు

101193

రాష్ట్రపతికి మాస్కో గౌరవ డాక్టరేట్ డిగ్రీ

మాస్కో, జూన్ 30: భారత రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌కు నేడు మాస్కో విశ్వవిద్యాలయం చారిత్రక విజ్ఞాన శాస్త్రంలో డాక్టరేట్ గౌరవ బిరుదునిచ్చి సన్మానించినది. విశ్వవిద్యాలయ రెక్టర్ పేట్రోవిస్కీ రాష్ట్రపతికి స్వాగతం చెబుతూ రాష్ట్రపతి పాండిత్యాన్ని ప్రశంసించారు. రాష్ట్రపతి తనకీవిధంగా గొప్ప గౌరవం కల్గించినందుకు కౌన్సిల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సోవియట్ శాస్త్రవేత్తలు విశాల విశ్వాన్ని పూర్తిగా ఆకలింపు జేసుకొన్నారనీ, మాస్కో విశ్వవిద్యాలయం శాస్త్రం, సంస్కృతి అభివృద్ధికి ఎంతో కృషిచేసిందనీ యీ సందర్భంలో రాష్ట్రపతి అన్నారు.

గొప్ప వేలం

నాంపల్లి నుండి, ఆగాపురా పోవు రోడ్డుపైగల పక్కా బిల్డింగ్ మోటారు గ్యారేజి గలిగియున్నదానిని 3-7-60 ఆదివారంనాడు వేలం వేయబడును.

హబీబ్ & కంపెని ఆక్షనీర్,
హబీబ్ నగర్.

S. S.

భూసంస్కరణలఆశయంఅధికోత్పత్తి, బీదలకుభూమిపంపిణీ

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

ఆంధ్రస్వాతంత్ర్యోద్యమ చరిత్ర రచన

ఈ సంవత్సరాంతానికి 1500 పుటలు గల రెండు సంపుటాలు సంసిద్ధం

హైదరాబాద్, జూన్ 30

నేడు శాసనసభలో ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య ప్రశ్నోత్తర సమయంలో మాట్లాడుతూ పరిపాలనా సంస్కరణల సంఘాన్ని ప్రభుత్వం నియమించినదనీ, పరిపాలనను సమర్థవంతముగ చేయుటకు కావలసిన పద్ధతులను ఈ కమిటీ మూడు నెలలలో సిఫార్సు చేస్తూ నివేదిక అందించాల్సి ఉందనీ అన్నారు. శ్రీ కాశిరెడ్డి అడిగినప్రశ్నకుఆయనసమాధానంచెబుతూ ప్రధాన కార్యదర్శి ఈసంఘానికిఅధ్యక్షులనీ, రిటెన్యూబోర్డు సభ్యుడు శ్రీ కె.యన్. అనంతరామన్ ఉపాధ్యక్షులనీ, మరిఐదుగురు సభ్యులను నియమించారనీ తెలియజేశారు.

శ్రీ కాశిరెడ్డి అడిగిన మరొక ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి సమాధానం చెబుతూ సర్వీస్ యూనాములకు తక్కువీబుణములను యిచ్చుటకై ఏవిధమైన ప్రతిపాదన ప్రభుత్వం ఆలోచించడం లేదన్నారు.

ఉప ముఖ్యమంత్రి, శ్రీ నాగిరెడ్డి అడిగిన ప్రశ్నకు కర్నూలు జిల్లాలోని మార్కాపురంలో ఏవిధంగానూ పంటలు దెబ్బతినలేదనీ, దీనికిగాను శిస్తులను తగ్గించడంకాని, శిస్తులకు గడువు యివ్వటంకాని జరగదనీ జవాబిచ్చారు. కార్మిక వర్గాలకు తగినంత పని మార్కాపురం తాలూకాలో లేకపోవడము వలన ప్రభుత్వం 5 లక్షలరూపాయలకుపైగా సహాయకార్యక్రమాల నిర్వహించుటకు మంజూరు చేసినది. ఈ కార్యక్రమములను నిర్ణయించుటకై జిల్లా కలెక్టరు జిల్లా పరిషత్ అధ్యక్షులితోను, సమితుల అధ్యక్షులతోను సంప్రదిస్తారు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య అడిగిన ప్రశ్నకు విద్యాశాఖమంత్రి శ్రీ పట్టాభి రామారావు జవాబు చెబుతూ ఆంధ్రదేశస్వాతంత్ర్యోద్యమ చరిత్రను వ్రాయుటకై ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షతన ప్రభుత్వం 27 గురు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించినదన్నారు. ఇంతవరకూ మూడుసంపుటములుగా హైదరాబాదు స్వాతంత్ర్యోదమ చరిత్ర ప్రచురించబడినదని ఆయన తెల్పారు. 1920-48 ల మధ్య హైద్రాబాద్‌లో జరిగిన చరిత్రను సేకరించి శ్రీ ఆర్.ఎం.జోషి రిటైర్డు డైరెక్టరు (సెంట్రల్ ఆఫీసు) నియమించబడ్డారనికూడా తెలిపారు. రిసెర్చి ఆఫీసరు, మద్రాసు రికార్డు ఆఫీసునుండి సేకరించిన 1857-1905ల మధ్య జరిగిన ఆంధ్రుల చరిత్ర 4 వేల పైపు చేయబడిన కాగితములు, 1905-1920ల మధ్య జరిగిన చరిత్ర 10 వేల పైపు చేయబడిన కాగితములుగానుతయారైనదని అన్నారు. ప్రచురించుటకై (4,5 సంపుటాలు) రెండవసంపుటమునకు ప్రాతిపదికసమాచార సేకరణకుగాను శ్రీపుట్టపర్తిశ్రీనివాసాచారిని సంపాదకులుగానియమించబడ్డారు. ఈ సంవత్సరాంతానికి మొదటిసంపుటము 500 పేజీలతోను, రెండవ సంపుటము 1,000 పేజీలతో సంసిద్ధం కాగలవన్నారు. మొదటి సంపుటం సంపాదకుని నిర్ణయం ఇంకా జరుగలేదు.

వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి శ్రీ వేమయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంచెబుతూ రాష్ట్రములో ప్రస్తుతము 10 పశు సంపత్తి కేంద్రాల నుండి పాల సరఫరా అగుచున్నదని, 1960-61 లలో మరి మూడు కేంద్రాలను ప్రారంభించాలని పశుసంవర్ధకశాఖ ఆలోచిస్తున్నదని తెలియజేశారు.

శ్రీ వేమయ్య అడిగిన మరియొక ప్రశ్నకు శ్రీ రామచంద్రారెడ్డి సమాధానంచెబుతూ కనీస వేతనాలచట్టము ప్రకారము వేతనాలను నిర్ణయించి అమలు జరపాలనీ, మైకా గనులు, పబ్లిక్ మోటార్ ట్రాన్స్‌పోర్టు, నూనె మిల్లులు, ఉన్ని తివాచీల సంస్థలు మరియు శాలువ తయారీ నిర్మాణ సంస్థలు, రాళ్ళుకొట్టే కార్మికులు, తోళ్ళ పరిశ్రమ, వ్యవసాయం, రోడ్ల నిర్మాణం, భవన నిర్మాణం, స్థానిక సంస్థల అధికారులు, (ఆంధ్ర ప్రాంతము మాత్రమే) బియ్యం, పిండి మరలు మరియు పొగాకు ఉత్పత్తి సంస్థలలో పనిచేయువారలకు కనీస వేతనాలను నిర్ణయిస్తారన్నారు. మరియు సినిమాలు, హోటళ్ళు కొయ్యసామానుల ఉత్పత్తి సంస్థలలో పనిచేయు ఉద్యోగులకు కూడ వర్తింపజేస్తారన్నారు.

శ్రీ నాగిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ఏప్రిల్ నెలలో ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో ఆహార ధాన్యాల గురించి భవిష్యత్తు విధానానికి సూచనలు చేయవలసినదిగా ఒక కమిటీని నియమించినదన్నారు.

ఆస్ట్రియాలో కృశ్చేవ్ పర్యటన

వియన్నా, జూన్ 30

రష్యాప్రధాని శ్రీ నికిటా కృశ్చేవ్ శిఖరాగ్ర చర్చలు విఫలమైనతరువాత ప్రప్రథమంగా ఆస్ట్రియాలో తొమ్మిది రోజులపర్యటనకై వచ్చారు. అమెరికా, ఫ్రాన్సులకుయిచ్చే గౌరవ మర్యాదలు వీరికి కూడా ఇవ్వబడినవి.

ఇక్కడకు వచ్చినప్పుడు ఆస్ట్రియాలోని హంగెరియన్ శరణార్థులు, ఆస్ట్రియావారు కలసి ఉమ్మడిగా కృశ్చేవ్‌కు విందుచేస్తారు.

ఆస్ట్రియా ప్రధాని శ్రీ జూలియస్ రాబ్ ప్రజలకు మనవిచేస్తూ 1955 లో సోవియటు ప్రభుత్వం తమ అధికారాన్ని ఆస్ట్రియాలో వదలుకొని స్వతంత్రతను కలిగించింది కనుక శ్రీ కృశ్చేవ్‌కు హృదయపూర్వకంగా స్వాగతం యివ్వాలన్నారు.

బెల్జియం కాంగో

ప్యారిస్, జూన్ 30

బుధవారంనాడు బెల్జియం కాంగో స్వాతంత్ర్యాన్ని పొందినది.

బెల్జియం కాంగోలో మే 30 వ తేదీన పార్లమెంటుకు ఎన్నికలు జరిగాయి. గతవారం బెల్జియం కాంగో ప్రధానిగా పాట్రిక్ లుముంబేచా అధ్యక్షుడిగా జోసఫ్ కాసావుబో ఎన్నికయినారు.

దేశంలో చమురు ఉత్పత్తి కృషి

అన్ని విధాలా రష్యా సహాయం చేయబోతున్నట్లు శ్రీ మాలవీయ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 30

అంకిలేశ్వర్, కాంబే ఇంకా తదితర ప్రదేశాలలో కనుగొనబడిన చమురుగనులనుండి నూనె ఉత్పత్తిలో భారతదేశానికి సంపూర్ణ సహాయ మొనర్చుటకు సోవియట్ ప్రభుత్వం అంగీకరించినదని గనుల, నూనెపరిశ్రమల మంత్రి శ్రీ కె.డి. మాలవీయనేడు చట అన్నారు.

మనదేశంలో కూనె ఉత్పత్తివిషయంలో సోవియట్ సహాయంగురించి సోవియట్ అగ్రనాయకులతో చర్చించినప్పుడు వారు అందులకు సాధారణ అంగీకారం వ్యక్తపరచారని, శివారాల పాటు సోవియట్ దేశాన్ని పర్యటించి వచ్చి నేడే తిరిగివచ్చిన శ్రీమాలవ్యా అన్నారు. సోవియట్ యూనియన్ ఇంతవరకు మనతో కేవలం నూనెను కనుగొనుటలోనే సహకరిస్తూ ఉండెనన్నారు. నూనె ఉత్పత్తిని అభివృద్ధి పరచుటలో మనకు సహాయ మొనర్చుటకు వెంటనే ఒక వంద మంది నిపుణులు మనదేశానికి వస్తున్నారన్నారు.

ఇండియాకు పెట్రోలును సప్లయి చేయుటకు సోవియట్ యూనియన్ మనతో యింతలోనే ఒక ఒప్పందంపై సంతకంచేయగలదు. పబ్లిక్ రంగంలో తెరువబడే నూనె పంపకము కంపెనీ ద్వారా ఈ పెట్రోలుపంపకంజరుగును. కూల్డ్ ఆయిల్ దిగుమతేమైనా జరుగుతుందా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ మాలవ్యా ఆవిషయంలో యెట్టి నిర్ణయము జరుగలేదన్నారు. కాని మన కెప్పుడు అవసరమున్నా కూడాయిల్‌ను సరఫరా చేయుటకు సోవియట్ యూనియన్ సిద్ధముగా ఉన్నదన్నారు.

నూనెను కనుగొనుటకు, ఉత్పత్తి చేయుటకు కావలసిన పరికరాలను సప్లయిచేయుటకు, నూనె పరిశ్రమలో భారతీయులకు సాంకేతిక శిక్షణ నొసగుటకు సోవియటు యూనియన్ అంగీకరించినదన్నారు. భారత దేశానికి ఇదివరకే సప్లయిచేసిన నూనె యంత్రాలవిడిభాగాలను ఇచటనేతయారు చేయుటకు వీలుగా కొన్ని వర్క్‌షాపులను తెరుచుటకుకూడ సోవియటు అంగీకరించినదన్నారు. భారతీయులకు శిక్షణ నొసగుటపై సోవియటు నూనెనిపుణులు చాలా ప్రాధాన్యత నిస్తున్నారు. అయినంతత్వరలో మనదేశంలో నూనెనిపుణుల బృందాన్నొకదానిని వారు తయారు చేయదలచారన్నారు. భారత మూనె పరిశ్రమను సోవియట్ సహాయంద్వారా అభివృద్ధి చేయుటలో అగు ఖర్చును సోవియట్ మనకిచ్చుటకు లోగాఒప్పుకున్నబుణం నుండే తీసుకోబడునన్నారు. ఆబుణం నుండి రు. 33 కోట్లు నూనెపరిశ్రమాభివృద్ధికి కేటాయించబడినవన్నారు. ఈ విషయంలో మిగతా వివరాల చర్చించుటకై భారత బృంద మొకటి సోవియట్ లోనే ఉండిపోయనదని అన్నారు.

హైదరాబాదు- ములుగు రోడ్డుకుగండి

హైదరాబాద్, జూన్ 30

హైదరాబాదు- ములుగు రోడ్డు 816 మైలువద్ద కొట్టుకుపోయింది. కాబట్టి ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోయినవి.

పశ్చిమ టిబెట్ శరణార్థులు

కులూ లోయలో పునరావాసం

చండీఘర్, జూన్ 30

పశ్చిమ టిబెట్‌నుండి వచ్చిన శరణార్థుల పునరావాసానికై పంజాబ్ ప్రభుత్వం కులూవద్ద ఒక క్యాంపును ఏర్పరుస్తున్నది. ఈమధ్యనే పంజాబ్ రాష్ట్రంలోనికి 422 మంది టిబెట్ కాందిశీకులు ప్రవేశించారు.

వీరు కులూ లోయలోని మనాలివైపు వెళ్లుతున్నారు. పర్వతప్రాంతాలలో రోడ్లువేయడానికి వీరు వినియోగింపబడగలరు. మిసమరి శిబిరంనుండి వచ్చిన 12 వందలమంది కాందిశీకులు డెల్‌హౌసీలోను, 500 మంది ధర్మశాలలోను ఉంచబడినారు.

మధిర తాలూకాలో 3 చెరువులకు గండ్లు

ఖమ్మం, జూన్ 30

గత మూడుదినాల్లో ఖమ్మం జిల్లా అంతటా మూడంగుళాల వర్షంపడింది. జిల్లాలోని చాలా చెరువులు నిండిపోయాయి. పంటపొలాల్లో విత్తడం ప్రారంభమైంది.

అధికవర్షాలవల్ల మధిర తాలూకాలో 3చెరువులకు గండిపడిందని తెలుస్తున్నది.

మలేరియా నిర్మూలన కార్యక్రమం

సాంకేతికసహకారసంస్థగాంటు

న్యూఢిల్లీ, జూన్ 30

భారత దేశపు మలేరియా నిర్మూలనకార్యక్రమానికి ఇంకాఅదనముగా సహాయం అందచేసే విషయమై అమెరికా సాంకేతిక సహకారసంస్థ. భారత ప్రభుత్వం కుదుర్చుకొన్న ఒడంబడికపై ఈ వేళ ఇక్కడ సంతకాలు జరిగాయి. ఈ ఒడంబడిక ఫలితంగా 881.218 డాలర్లు (సుమారు రు. 40 లక్షలు) యీ కార్యక్రమానికయి అందచేయ బడుతుంది. ఇందులో 719,985 డాలర్లుపెట్టి విదేశాల నుంచి డిడిటి దిగుమతి చేస్తారు. మిగతా సొమ్ము మలేరియాకు వాడే మందులు, లేబొరేటరీ పరికరాలు దిగుమతి చేయటానికి వినియోగిస్తారు. ఇప్పుడు మంజూరుచేసిన సొమ్ముతో కలిపి, మలేరియా నిర్మూలన కార్యక్రమానికి అమెరికా మొత్తం రు.985 కోట్లు పైచెల్కు ఆర్థిక సహాయాన్ని అందజేసింది.

గోదావరి నదీజలాల పంపిణీ ఒప్పందం

మహారాష్ట్ర కోరికపై పునః పరిశీలనకు సమావేశం

హైద్రాబాద్, జూన్ 30

గోదావరి నదీజలాల్ని ఆంధ్ర, మహారాష్ట్రల మధ్య పంపిణీ చేసే విషయమై 1951 నాటి ఒప్పందాన్ని పునః పరిశీలించేనిమిత్తం ఉభయప్రభుత్వాల ప్రతినిధులు జూలై నెలలో సమావేశమౌతారని ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య నేడు రాష్ట్ర శాసన సభలో చెప్పారు. తన ప్రభుత్వం అ ఒప్పందంతో సంతృప్తి పడుతున్నదనీ, కాని బొంబాయి ప్రభుత్వం దాన్ని పునః పరిశీలించాలని కోరుతూ కేంద్రానికి వ్రాసినదనీ ఆయనన్నారు. కేంద్రమే ఉభయ రాష్ట్ర ప్రభుత్వాల సమావేశాన్ని ఏర్పాటు చేస్తుంది.

తైరో ప్రభుత్వంపై అమ్మన్ రేడియో విమర్శ

అమ్మన్, జూన్ 30

కైరోలోని ఐక్య అరబ్ రిపబ్లిక్ నాయకులకువ్యతిరేకంగాతిరుగుబాటు జరుపవలసినదిగా అమ్మన్ రేడియో పిలుపు ఇచ్చినది. సిరియాలో అధికారంలో గల ఈ జిప్టు అధికారుల ఈ రేడియో విమర్శించినది.

మరణసుంకం చట్టాలు జూలై 1 నుంచి అమలు

న్యూఢిల్లీ, జూలై 1

1958 వ సంవత్సరపు మరణసుంకం (సవరణ) చట్టం, 1960వ సంవత్సరపు మరణ సుంకం (సవరణ) చట్టం ఈవాళటి నుంచి (1960 జూలై 1 నుంచి) అమలులోకి వచ్చాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖలో రెవిన్యూ శాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

1958 వ సంవత్సరపు మరణ సుంకం (సవరణ) చట్టం 1953 వ సంవత్సరపు మరణ సుంకంచట్టం నిబంధనలలో కొన్ని ముఖ్యమైన మార్పులు చేసింది. ఈ సవరణ చట్టం క్రింద సాధారణమినహాయింపు పరిమితి ఒక లక్ష రూపాయలనుంచి రూ. 50 వేలకు తగ్గింది. క్రింది వర్గాలలో మరణ సుంకం రేట్లు కూడా కొద్దిగా తగ్గించబడ్డాయి.

1960 జూలై 1 వ తేదీన లేదా ఆ తరువాత సంభవించిన మరణాల సందర్భంలోని మినహాయింపు పరిమితి, మరణ సుంకం రేట్లకు సంబంధించిన కొత్తనిబంధనలు పడినాయి

చైనా దురాక్రమణ చర్యపైనేపాల్ విమర్శ

ఖాట్మాండు, జూన్ 30

నేపాలీ కాంగ్రెసు (పాలక పక్షం) ప్రధాన కార్యదర్శి శ్రీ భద్రదర్మ నేడొక ప్రకటనలో చైనా సాయుధ దాడి స్నేహ విరుద్ధ, అవాంఛనీయమైన చర్య అని పేర్కొన్నారు.

చౌఎన్ లై యిటీవల నేపాల్ వచ్చినప్పుడు కుదుర్చుకొన్న ఒప్పందాన్ని కూడ ఉల్లంఘించి దురాక్రమణ జరపబూనడం శోచనీయమనీ, నేపాల్ శాంతి శాముకత్వాన్ని బలహీనతగా తీసుకొంటే ఏనేపాలీయుడూ సహించడనీ అయనపేర్కొన్నారు. ఎట్టిదురాక్రమణనైనా ఎదుర్కొడానికిసిద్ధంగా ఉండాలనిఆయననేపాలీయులకువిజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటన నేపాల్ కాంగ్రెసు అధికార ప్రకటనగా, చైనా చర్యకు జవాబుగా భావించబడుతున్నది.

నేపాల్ ప్రతిపక్ష నాయకుడు భారత్ షంషీర్ చైనా చర్య దురాక్రమణకు నాందిగా శంకిస్తున్నాననీ, చైనా ఆసియాలోని యితర పొరుగు దేశాలతో కూడ యిలాంటి సరిహద్దు వివాదాలలో ఉన్నదనీ అన్నారు.

ప్రధాని కొయిరాలా యీవిషయమయి అన్ని పార్టీల నాయకులతో చర్చలు జరుపుతున్నారు.

అసెంబ్లీలో బిల్లును ప్రతిపాదిస్తూ శ్రీ కె. వి. రంగారెడ్డి

ఇది అనేక రాష్ట్రాలలోని భూసంస్కరణల బిల్లుల కంటె మిన్నగా ఉన్నదని మంత్రి వివరణ

బిల్లులోని మినహాయింపులకు ఉభయ పక్షాల తీవ్ర విమర్శ

హైదరాబాద్, జూన్ 30

ఉప ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో సెలక్టుకమిటీ నివేదించిన విధంగా ఆంధ్రప్రదేశ్ భూమిపరిమితి బిల్లును ప్రతిపాదిస్తూ భూసంస్కరణల ప్రధానాశయాలు ఉత్పత్తినిపెంచడం, భూములులేని బీదలకు భూమినిలభింపజేయటమని అన్నారు. దున్నేవాడే భూమి యజమాని; అయితే ఉత్పత్తిని అధికంచేయడానికి ఉత్సాహముతో కృషిచేస్తాడు గనుక "దున్నేవాడికేభూమి" అనే సూత్రం ఆమోదించబడిందన్నారు.

అయితే ఆ తరువాత ప్రారంభమయిన చర్చలో ప్రతిపక్ష సభ్యులేగాక కాంగ్రెసు సభ్యులు కూడ ఈబిల్లులోని మినహాయింపుల్ని తీవ్రంగావిమర్శిస్తూ వాటి వలన అసలుబిల్లు ఆశయమే నెరవేరకుండా పోతుందని సభ్యులు అన్నారు.

రెవిన్యూ మంత్రి కూడ అయిన ఉపముఖ్యమంత్రి బిల్లు లోని మినహాయింపుల్ని సమర్థిస్తూ సమర్థవంతంగా నిర్వహింపబడే వ్యవసాయ క్షేత్రాల్ని విడదీస్తే ఉత్పత్తి తగ్గిపోతుందన్నారు ప్లానింగ్ కమిషన్ ఈ మినహాయింపుల్ని అంగీకరించినదన్నారు.

ఆదాయానికా, భూమికా పరిమితి అనే వివాదం ఆనవసరమనీ ఒకవ్యక్తికి గల భూమికీ--ఆదాయానికి కాదు--పరిమితి నిర్ణయించాలన్నదే ఆశయమనీ ఆయన అన్నారు. సెలక్టుకమిటీ నివేదించిన విధంగా ఉన్న బిల్లు పరిమితిగా ఏటా రు. 8600 నికరాదాయం వచ్చే భూమిని ఎకరాలలో నిర్ణయించాలని సూచిస్తున్నది. ఈ పరిమితిని ఎకరాలలో నిర్ణయించడంలో నివుణుల అభిప్రాయాల్ని స్వీకరించాం.

తీసుకొనే అదనపు భూములకిచ్చే నష్టపరిహారం ఎక్కువని కొందరు, తక్కువని కొందరు అంటున్నారనీ, అయినా అవసరమయిన ప్పుడే అంశాన్ని పునఃపరిశీలించవచ్చునని అన్నారు.

ఈబిల్లు ఏ యితర రాష్ట్రంలోని భూసంస్కరణల బిల్లుకంటె మెరుగ్గా ఉందని శ్రీ రంగారెడ్డి అన్నారు. దానిలో కౌలుదార్లకు సంబంధించిన అంశాలు తొలగించబడినవనీ, ఆ విషయమై మరో ప్రత్యేకబిల్లు సభ ముందుకు వస్తుందనీ మంత్రి అన్నారు.

ఈ చట్టాన్ని అమలుజరిపిన తరువాత అదనపు భూమి ఎంత ఉంటుందను కొంటున్నారని ఒక ప్రతిపక్ష సభ్యుడు ప్రశ్నించగా ఆవిషయాన్ని అంచనావేయడం కష్టమని మంత్రి అన్నారు. తెలంగాణ చట్టం విషయములో ఖమ్మంజిల్లాలో పంపిణీకి 10 లక్షల ఎకరాల భూమి లభిస్తుందనుకోగా, మళ్ళీ అంచనాలో ఆ సంఖ్య 10 వేల ఎకరాలకు తగ్గిందని ఆ తరువాత అంచనాల వలన ఆరేడువందల ఎకరాలకంటె మిగలదని తీలిందనీ ఆయన అన్నారు.

పరిమితిగా ఏడెకరాలున్నా, 30 ఎకరాలున్నా ఒక లేదనీ, అదనపు భూమి ఏమీ ఉండదనీ ఆయనన్నారు. పరిమితినిబట్టి కుటుంబంలో పిల్లలకు భూమి పంపిణీ జరుగుతుందనీ దానిని ఎవరూ కాదనలేరనీ ఆయనన్నారు. చాలమంది భూస్వాములు భూములు లేని రైతులకు అదనపు భూముల్ని అమ్మివారనీ యిది ఆహ్వానించదగినదే ననీ కూడ మంత్రి అన్నారు. భూమి ఎక్కువగా ఒకేవ్యక్తి దగ్గర ఉండరాదనే బిల్లు ఆశయం కూడ దీనివలన నెరవేరుతుతుందన్నారు.

రాష్ట్రంలో వివిధ వర్గాల క్రింద గల భూమి వివరాల్ని అందజేయమని కొందరు కమ్యూనిస్టుసభ్యులుకోరారు అది సాధ్యం కాదనీ, చాల జాప్యము అవుతుందనీ మంత్రిఅనగా 4 జిల్లాల వివరాల్ని శాంపిల్‌గా అందజేయవలసిందిగా మంత్రిని స్పీకర్ కోరారు.

సుప్రీంకోర్టుకు బిల్లు నివేదన

అప్పుడు శ్రీ బి.వి. శివయ్య (స్వతంత్రపార్టీ) లేచి ఈబిల్లును సుప్రీంకోర్టు అభిప్రాయానికి నివేదించాలనే సవరణను ప్రతిపాదించగోరారు. కేవలం రాష్ట్రపతి మాత్రమే సుప్రీంకోర్టు అభిప్రాయానికి బిల్లునైనా దేనినయినా పంపవచ్చునుగాని రాజ్యాంగములోని 143 సెక్షన్ ప్రకారంరాష్ట్ర శాసన సభ అలా చేయరాదని కొంతచర్చ అనంతరం స్పీకర్ రూలింగ్ యిచ్చారు.

శ్రీ దివికొండయ్య చౌదరి, పి. రాజగోపాల నాయుడు (స్వతంత్ర) జి. ఎల్లమంచారెడ్డి (కమ్యూనిస్టు) జె. వి. ముత్యాలరావు, లుకలాపు లక్ష్మణదాస్ (కాం), ఎస్. కె. వి. కృష్ణారావారం (ప్రజా) గార్లు ఆచర్చలో పాల్గొన్నారు.

తిరిగి కొత్త సెలక్టు కమిటీకి?

తిరిగి కొత్త సెలక్టు కమిటీకి యీ బిల్లును నివేదించాలని శ్రీ పి. రాజగోపాలనాయుడు, దివి కొండయ్య చౌదరి మరో ప్రతిపాదన తెచ్చారు. శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య (స్వ) కూడ అట్టి ప్రతిపాదన తెచ్చారు. ఈ సవరణల్ని సాధారణ చర్చ సందర్భంగా తీసుకోవచ్చునని స్పీకర్ అన్నారు.

బిల్లు స్వరూపం

1959 ఆగస్టులో నియమించ బడిన సంయుక్త సెలక్టుకమిటీ నివేదించిన విధంగా ఈ బిల్లు ఆదాయం ప్రాతిపదికపై గాక ఎకరాల ప్రాతిపదికపై పరిమితిని నిర్ణయించాలని సంకల్పిస్తున్నది. 5 గురు సభ్యులున్న ప్రతికుటుంబానికి కుటుంబ కమతంపై నాలుగు నూర రెట్లు పరిమితి సూచించబడింది. ఆతరువాత కుటుంబంలో ప్రతిఅదనపు సభ్యునికి ఒకొక్క కుటుంబ కమతము ఉంటుంది. భూములన్నీ 8 వర్గాలుగా విభజించబడి 6 నుండి 72 ఎకరాల వరకూ అందులో పరిమితి నిర్ణయించబడింది.

బాగానిర్వహించబడే వ్యవసాయ క్షేత్రాలు, చక్కెర మిల్లులు సేద్యం చేసే భూములు, తేయాకు, కాఫీ, రబ్బరుతోటలు, దేవాదాయ, ధర్మసంస్థల భూములు పరిమితి నుండి మినహాయించబడినవి.

చర్చ వివరాలు

శ్రీ బద్దం ఎల్లారెడ్డి (కమ్యూనిస్టు) చర్చను ప్రారంభిస్తూ యీబిల్లు వ్యవసాయ భూముల పరిమితి బిల్లు అనబడుతున్నా, దానిలోని అంశాల్ని బట్టి దీన్ని భూస్వాముల రక్షణబిల్లు అంటే బాగుంటుందన్నారు. ఈ బిల్లు అధికోత్పత్తికి ప్రోత్సాహాన్ని కల్గించడంగాని అదనపుభూమి పంపిణీకిగాని దోహదం చేయదన్నారు. బిల్లులోని మినహాయింపుల్ని విమర్శించారు.

రాష్ట్రాధినేత రైతాంగ లేకబీదహరిజనుడయినా పాలకపార్టీ యింకా స్వార్థపరులయిన భూస్వాములచేతిలో ఉందనేఅంశాన్ని ఈ బిల్లు స్పష్టపరిచిందన్నారు.

శ్రీ పి. రాజగోపాల నాయుడు (స్వతంత్ర) భూమికి పరిమితిని నిర్ణయించడాన్ని వ్యతిరేకిస్తూ అది వ్యక్తి స్వాతంత్ర్యానికి భంగమన్నారు. భూములులేనివారికి భూములివ్వాలంటే ప్రభుత్వం తనకున్న బంజరు భూముల్ని పంపిణీ చేయవచ్చునన్నారు. కాంగ్రెసు ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీ విధానంలో నడుస్తుందనడానికి యీ బిల్లు ఒకనిదర్శన మన్నారు.

శ్రీ లుకలాపు లక్ష్మణదాస్ (కాం) యీ బిల్లు సోషలిస్టు వ్యవస్థ సమాజ నిర్మాణానికి దోహదంచేస్తుందన్నారు. ఇతరఆదాయాలకు కూడ పరిమితినిర్ణయించడానికిది ప్రథమ సోపాన మన్నారు.

శ్రీ డి. హనుమంతరావు (కాం) యీ బిల్లులోని మినహాయింపుల వలన భూస్వాములు లాభపడగలరనీ వారి కంట్రాక్టర్లుకొని బాగా నిర్వహించబడే తేయాల్రలవంక మినహాయింపుల్ని కోరుతారనీ అన్నారు. దీనికంటే ప్రస్తుతం తెలంగాణాలో అమలులో వున్నపరిమితిబిల్లు ఉత్తమమయిన దన్నారు. బిల్లును పునఃపరిశీలించాలన్నారు.

శ్రీ తాళేటి వీరరాఘవులు (కాం) స్వతంత్రపార్టీ విమర్శలలో బలంలేదనీ యీబిల్లు సోషలిస్టు సమాజ నిర్మాణానికి దోహదం చేస్తుందనీఅన్నారు.

ఎస్.వి.కె. ప్రసాద్ (కమ్యూ) ఈబిల్లు అదనపు భూమిని తీసుకొనడంగాక పెద్ద భూమి కమతాలకు గ్యారంటీ యిస్తుందన్నారు. కాంగ్రెసు స్వతంత్ర పార్టీ కోరిన విధంగా వ్యవహరిస్తున్నదన్నారు.

శ్రీ తరిమెల రామచంద్రారెడ్డి (కాం) ప్రభుత్వ వాగ్దానాలపై గత ఐదేండ్లుగా ఓర్పుతో వేచియున్న ప్రజలకు యీ బిల్లు తీరని ఆశాభంగాన్ని కలిగించినదన్నారు. భూసంస్కరణల్ని తేవాలనే ప్రభుత్వనిజాయితీ ఇందులో కనబడలేదన్నారు. మినహాయింపులు చాల ఉన్నవి. దీనివలన బిల్లుఆశయం నెరవేరదు. దీనికి తగు సవరణలు అవసరమన్నారు.

చర్చ రేపు కొనసాగుతుంది.

ఆకలినిర్మూలనోద్యమం

నేడే ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూన్ 30

ప్రపంచంలో పెరిగిపోతున్న జనాభానిరోధం "ఆకలినుండి స్వేచ్ఛ" అనే కొత్త ఉద్యమాన్ని ఐక్యరాజ్య సమితి ఆహారవ్యవసాయ సంస్థ సభ్య రాజ్యాలు రేపు ప్రారంభిస్తున్నవి. రేపు ఢిల్లీలో రాష్ట్రపతి రిబాన్డ్ ప్రసంగాన్ని రిలేచేయడంతో ఈఉద్యమానికి ప్రారంభోత్సవం జరుగుతుంది. ఆ సందర్భములో జరిగే సభకు కేంద్రవ్యవసాయ మంత్రి డా॥ పంజాబ్ రావు దేశముఖ్ అధ్యక్షత వహిస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఆకలి నివారణోద్యమ సందర్భముగా రేపు సాయంత్రము 6 గంటలకు జూబిలీహాల్‌లో వ్యవసాయమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిఅధ్యక్షతలో జరిగేసభలో గవర్నర్ శ్రీ భీమ్ సేన్ సచార్ ప్రారంభోత్సవము చేస్తారు.

రాష్ట్రంలో వన మహోత్సవం

హైదరాబాదు, జూన్ 30

జూలై 1 నుంచి 7వ తేదీ వరకు జరిగే వనమహోత్సవ సప్తాహం సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ఆహార వ్యవసాయమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి జూలై 1వతేదీ రాత్రి 9 15 గంటలకు "వనమహోత్సవ ప్రాముఖ్యమును" గురించి తెలుగులో రేడియోలో ప్రసంగం చేశారు. జూలై 8వతేది ఉదయం 8 గంటలకు రాజేంద్రనగర్ బ్లాకులోని ఐద్వేలులో వనమహోత్సవానికి వ్యవసాయ మంత్రి ప్రారంభోత్సవం చేస్తారు.

కేంద్రసిబ్బంది సమ్మె ఆత్మహత్యా సదృశం

వారికోర్కెలన్నీ తీర్చాలంటే అదనముగా రు. 70 కోట్లు కావాలని శ్రీ గాడ్గిల్

సిమ్లా, జూన్ 30

సమ్మెకు పూనుకోవలదని పంజాబ్ గవర్నర్ శ్రీ ఎన్.వి. గాడ్గిల్ కేంద్ర సిబ్బందిని నేడు కోరారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె ఉద్యమము ఆత్మహత్యా సదృశమైనదని శ్రీ గాడ్గిల్ అన్నారు.

ఒక వేళ ప్రభుత్వము వారికోర్కెలన్నింటినీ తీర్చాలంటే ప్రభుత్వానికి 70 కోట్లు అదనముగా ఖర్చవుతుందని శ్రీ గాడ్గిల్ అన్నారు. ఉద్యోగులు అధికారులతో సంప్రదింపుల ద్వారా తమ కోర్కెల్ని నెరవేర్చుకోవాలని ఆయన కోరారు.

పూర్తి గాపన్నుబకాయల వసూలు

ఎనుకూరు పంచాయతికృషి

నేపాల్-చైనా సరిహద్దు ఒప్పందం

రద్దుచేసుకోవాలని నేపాల్ ప్రతిపక్ష నాయకుని అభ్యర్థన

ఖాట్మండు, జూన్ 30

నేపాల్ ప్రజా ప్రతినిధుల సభలోని ప్రతిపక్ష నాయకుడు హరిశ్చంద్ర నేపాల్-టిబెట్ నిసైన్యమండలాన్ని చైనా ఉల్లంఘించి జరిపినదాడి దృష్ట్యా కొయిరాలా ప్రభుత్వం చైనా-నేపాల్ చేసుకొన్న సరిహద్దు ఒప్పందాన్ని రద్దుచేయాలని పేర్కొన్నారు.

ఇప్పటికైనా చైనా ప్రభుత్వంతో చేసుకొనే ఒప్పందాలు ఒడంబడికలకు ఎట్టి విలువ ఉండదని కొయిరాలా ప్రభుత్వం గుర్తించాలని ఈతను అన్నాడు.

హిందీలోకి కేంద్ర శాసనాల అనువాదం

త్వరలోనే కమిషన్ నియామకం

శ్రీనగర్, జూన్ 30

కేంద్ర శాసనాల అన్నింటినిహిందీలోనికి తర్జుమా చేయడానికిప్రాంతీయ భాషలకై న్యాయసంబంధమైన పారిభాషిక పదముల తయారు చేయడానికి కేంద్ర న్యాయ మంత్రాంగం త్వరలై ఒక కమిషన్‌ను నియమించనున్నది. అధికారభాషా కమిషన్ సిఫారసులపై పార్లమెంటరీ కమిటీ వేదిక దృష్ట్యా భారతాధ్యక్షులు ఇచ్చిన ఆదేశాన్ని పురస్కరించుకొని ఈ కమిషన్ వేయబడుతున్నది.

ఇక్కడ జరుగుతున్న న్యాయశాఖా మంత్రుల సమావేశంలో కేంద్ర న్యాయ మంత్రి శ్రీ సేన్ ఈవిషయాన్ని వెల్లడించారు.

క్యూబాచర్య పాక్షికమైనది

సూనె శుద్ధికర్మాగారం స్వాధీనం చేసుకొనడంపై విమర్శ

వాషింగ్‌టన్, జూన్ 30

అమెరికన్ ప్రభుత్వ టెక్సాకో సూనె శుద్ధికర్మాగారాన్ని క్యూబా ప్రభుత్వం సరియైన కారణము లేమి చూపకుండా స్వాధీనపరచుకొన్నదని స్టేట్ శాఖ ఆరోపించినది.

అమెరికన్ సంస్థను డా॥ ఫిడెల్ కాస్ట్రో ప్రభుత్వం పక్షపాతయుతంగా గైకొన్నదని వివరించారు.

క్యూబా ప్రభుత్వపు ఈ చర్యచే అమెరికన్ కంపెనీకే కాక వెనిజులాకు కూడ తీవ్రనష్టము కలుగుచున్నదనీ, అచ్చటినుండి కంపెనీకి చాల కాలము నుండి సూనె లభ్యమౌతున్నదనీ తెలియజేశారు.

ఈ ప్రకటనను స్టేటుశాఖ ప్రతినిధి లింకన్ వైట్ చదువుతూ క్యూబా ప్రభుత్వం అన్యాయాశాంతం చేసిందనీ రష్యానుండి దిగుమతిఅయిన క్రూడాయిలును దీనిలో శుద్ధిచేయుటకు అంగీకరింపలేదు. దానితో క్యూబా ప్రభుత్వం ఈ చర్యకు దిగింది అని అన్నారు.

అమెరికన్ సూనె శుద్ధి కర్మాగారం

స్వాధీనం చేసుకొంటూ క్యూబా ప్రభుత్వ ఉత్తర్వు

హవానా, జూన్ 30

అమెరికన్ టెక్సాకో సూనె శుద్ధి కర్మాగారాన్ని స్వాధీనపరచుకోవలసిందిగా క్యూబా ప్రభుత్వం నిన్న ఉత్తర్వు చేసింది. అధికారయుతంగా వచ్చిన వార్తలనుబట్టి టెక్సాకో కంపెనీవారు క్యూబాదేశపు సూనెను శుద్ధి చేయుటకు నిరాకరించారని తెలియుచున్నది.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ తమ జీవితానందమును యోగ్యతను సంపాదించుకొనుటకు నేడే సుప్రసిద్ధ డాక్టరు చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. డాక్టర్ గారు తమ 40 సంవత్సరాల దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకు జీవించడానికి ఇచ్ఛను,ఉత్సాహాన్ని కలుగజేశారు. ఈ సువర్ణావకాశమువల్ల లాభముపొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.



సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్, నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్ హైద్రాబాదు.

కార్వరి సం॥ ఆషాఢ శు॥ సప్తమి
రా 9-20 ఉ ఫ రా 8-27
తె వ 5-1 నుంచి
(శాలివాహన శకము: 10-4-1882)
1960 జూలై 1 శుక్రవారము

"అధ్యయన దాన యజ్ఞంబులధిప వైశ్యునకును గృత్యముల్ శుద్ధార్జనమున ధనము సంచితవ్యంబు పసుల రక్షించువాఁడతండు వానికి నిది మహాధర్మ మనఘ."

-భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 జూలై 1 శుక్రవారము

నాగ నాయకుని పలాయనము

అస్సాం రాష్ట్రంలోని కొండజాతులలోకొందరిని హింసాత్మక చర్యలకుప్రోత్సహించి, తిరుగుబాటు గావించుటకు పురికొల్పిన ఫిజో, ఇంగ్లండు దేశానికి పలాయితుడై పోయినాడు. లండన్‌లో ఫిజో కార్యకలాపాలు యెట్లుండునో యింకను స్పష్టముగా తెలియరాలేదు. భారతదేశ వ్యతిరేక ప్రచారమును కొంత యీయన చేయదలచినట్లు వార్తలు తెలుపుచున్నవి. ఇంగ్లండుదేశము యీ ప్రచారానికి అవకాశము కలిగించినచో, అది స్నేహపూర్వకమైన చర్యకాజాలదు. కావలసినచో ఫిజోను తమకు అప్పగించవలసినదని భారత ప్రభుత్వము ఇంగ్లండునుకోరవచ్చును. ఈ కోరిక ఫిజో చర్యల మీద ఆధారపడియుండగలదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ తెలిపియున్నారు. ఇంగ్లండు-ఇండియాల మధ్య గాఢమైన స్నేహ సంబంధాలు కలవు. ఇంగ్లండు ప్రభుత్వము యీ సత్యమును గమనించి స్నేహపూర్వక విధానమునే అవలంబించగలదని ఆశించుచున్నాము.

కొన్ని సంవత్సరాల నుండి ఫిజో రహస్యముగా పనిజేయుచు అస్సాం రాష్ట్రములోని నాగులను జాతీయ వ్యతిరేక విధానాలను అమలుచేయుటకు ప్రోత్సహించుచున్న సంగతి పత్రికా పాఠకు లందరికిని తెలిసిన సత్యమే. నాగులు ప్రత్యేకమైన జాతికి చెందినవారనియు, వారు అస్సాం రాష్ట్రములో నుండజాలరనియు, వారికి ప్రత్యేకరాష్ట్రము కావలెననియు ఫిజో నాగులలోదుష్ప్రచారము గావించి హింసాత్మకమైన ఆందోళనను లేవదీసియుండెను. భారత ప్రభుత్వము యీ పరిస్థితిని వాస్తవిక దృక్పథముతో యెదుర్కొని నిగ్రహముతో సమర్థవంతముగా వ్యవహరించినది తత్ఫలితముగా నాగులలో చాల మందికి సరియైన సంగతులు తెలిసి, ఫిజో దుష్ప్రచారమును గుర్తించుట జరిగినది. ప్రస్తుతము యింకను కొద్దిమంది నాగులలో ఫిజో వ్యాపింపజేసిన విషము యొక్క ప్రభావము కనుపించుచున్నది. త్వరలోనే యీవిషము కూడ తొలగిపోగలదని ఆశించుచున్నాము.

అస్సాం రాష్ట్రములోని కొండజాతులు తాము ప్రత్యేకమైన జాతికి చెందినవారమని చెప్పుకొనుట సత్యము కాజాలదు. నాగులు నూటికి నూరుపాళ్ళు భారతీయులు. వారికి ప్రత్యేకమైన జాతి, మత మేమియును లేదు. నాగుల శ్రేయస్సు, అస్సాంరాష్ట్రములో నుండుట మీదనే ఆధారపడియున్నది. నాగులు నివసించు ప్రాంతము చాల కొద్దిది. ప్రత్యేక రాష్ట్రముగా యేర్పడదగిన ఆర్థికపటిష్ఠత యీ ప్రాంతానికి లేదు నాగుల అభివృద్ధిపట్ల కేంద్ర ప్రభుత్వము తీసికొనుచున్న శ్రద్ధ ప్రశంసనీయమైనది. అస్సాం రాష్ట్రప్రభుత్వము నాగుల అభివృద్ధికొరకు ప్రత్యేకమైన కార్యక్రమాలను అమలు జేయుచున్నది. ఈ విధముగా వెనుకబడియున్న నాగులను సర్వవిధాల అభివృద్ధిలోనికి తీసికొని వచ్చుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధను తీసుకొనుచున్నవి. కావున నాగులు, యీ కార్యక్రమాలలో సహకరించి పనిచేయుట మిక్కిలి అవసరము.

ప్రస్తుతము నాగులలో ఫిజో పలుకుబడి చాలమట్టుకు తగ్గిపోయినది. వాస్తవ పరిస్థితిని నాగులు తెలుసుకొనినందువలన అధిక సంఖ్యాకులు ఆయనను అనుసరించుటలేదు. ఇక ముందు తన ఆటలు పూర్వమువలె సాగజాలవని గ్రహించి, ఫిజో భారత దేశము నుండి పలాయనము చిత్తగించినాడు. నాగులకు ఫిజో ప్రతినిధి కాజాలడు. తమ అభిప్రాయాలను ఫిజో తెలియచేయుటలేదని నాగులలో అనేకులు భారత ప్రభుత్వానికి తెలియజేసినట్లు వార్తలు తెలుపుచున్నవి. అందుచేత ఇంగ్లండులో నుండి, ఫిజో యేమి ప్రకటనలు జేసినప్పటికిని, యేవిధమైన అభిప్రాయాలు ప్రకటించినప్పటికిని వానిని భారత ప్రభుత్వము గుర్తించజాలదు; వాని ప్రభావము భారత ప్రభుత్వవిధానాల మీద పడజాలదు. నాగప్రాంతములో పరిస్థితి చాలమట్టుకు అదుపులోనికి వచ్చినది. ఫిజో కుటుంబమువారు స్వయముగా, శాంతియుత పద్ధతులను ప్రచారము గావించుచు, భారతపౌరులుగా తమ కర్తవ్యములను నెరవేర్చుచున్నారని తెలియుచున్నది. నాగప్రాంతములోని భారత సైన్యము మిక్కిలి బాధ్యతతో వ్యవహరించినది. ఇందుకు భారతసైన్యమును ప్రత్యేకముగా అభినందించవలసియున్నదని లండన్‌లో భారత రక్షణ మంత్రి ఒక ప్రకటన గావించియున్నారు. తన దేశమునుండి పలాయనమై పోయిన ఫిజో ప్రకటనలకు యేవిధమైన ప్రాధాన్యమూ యిచ్చుట జరుగదని నిస్సందేహముగా చెప్పవచ్చును. నాగ ప్రాంతములో అమలు జేయబడుచున్న నిర్మాణాత్మక కార్యక్రమాల ఫలితముగా పరిస్థితి పూర్తిగా ప్రశాంతముకాగలదని ఆశించవచ్చును.

అస్సాంలో అధికార భాష ఆందోళన

ముఖ్యమంత్రి చాలిహా ప్రకటన

గౌహతి, జూన్ 30

అస్సాంలో కొనసాగిన భాషా ఆందోళనను అణచడానికి సైన్యం విని యోగింపబడినదన్న వార్త అస్సాం ముఖ్యమంత్రి బిమల ప్రసాద్ చాలిహా ఖండించారు. శ్రీ చాలిహా ఒక ప్రకటనలో రాష్ట్రంలో కొనసాగిన అధికారభాషా ఆందోళనను కొన్ని వార్తా పత్రికలు ఉద్రేక పూరితంగా చిత్రించి దేశానికి చాలా నష్టాన్ని కల్గించాయని అన్నారు.

సమీప భవిష్యత్తులో ప్రపంచ యుద్ధ భయంలేదు

ప్రపంచ పరిస్థితిపై క్రుశ్చేవ్ అభిప్రాయం

మాస్కో, జూన్ 30

సమీప భవిష్యత్తులో యుద్ధము రాగలదని తాము ఊహించడము లేదని సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ అన్నాడు. పరిస్థితులు ప్రమాద భరితముగానే ఉన్నాయని నిరాయుధీకరణలాంటి ప్రధాన సమస్యలు అపరిష్కృతముగానే ఉన్నాయని అన్నారు

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ క్రెమ్లిన్‌లో ఇచ్చిన విందు సందర్భముగా క్రుశ్చేవ్ భారతీయ జర్నలిస్టులతో మాట్లాడుతూ పై అభిప్రాయాన్ని వెల్లడించారు. ప్రస్తుత ప్రపంచ పరిస్థితి ప్రమాద భరితంగా లేదన్నారు.

ప్రమాదకరమైన ఆయుధాలపెక్కుదేశాలు కల్గి ఉన్నాయని నిరాయుధీకరణ సాధింపబడలేదని అందువల్ల యుద్ధ ప్రమాదము ఎల్లప్పుడూ ఉంటూనేఉన్నదని అన్నారుక్రుశ్చేవ్. అంతర్జాతీయ పరిస్థితి చెడిపోకుండా ఉండటానికి సోవియట్ యూనియన్ సర్వదా కృషి చేయగలదని ఐతే అంత మాత్రాన ప్రపంచ పరిస్థితి విషమించకుండా ఉండటం ఒక్క సోవియట్ యూనియన్‌పైనే ఆధారపడి లేదని అన్నారు.

చైనాకు సంబంధించిన అన్నిఅంశాలలో పెకింగ్ ప్రభుత్వాన్ని సంప్రదించడము తగునన్నారు. సమితిలో చైనాకు సభ్యత్వము ఇవ్వకపోవడం-అసహజమూ దారుణమైనదీ అని నిరాయుధీకరణ సమస్యపై భారతప్రధాని అనుసరిస్తున్న విధానము సవ్యముగానే ఉన్నదని అన్నారు.

"అద్భుతమైన విమానయానం"

ఆవ్రో -748 విమానం చోదకుని ప్రశంస

లండన్, జూన్ 30

"అద్భుతం హాయిగా ప్రయాణము చేశాను" అని ఆవ్రో-748 విమానము మొదటి ప్రయాణములో విమానాన్ని నడిపిన చోదకుడు జిమ్మీహారిసన్ విమానములోంచి దిగుతూ జూన్ 25వ తేదీన అన్నాడు. ఆనాటి ఉదయము పదకొండుంబావుకు మాంచెస్టర్ చేరువలోని వున్‌ఫర్డు విమానాశ్రయమునుంచి యీవిమానము బయలుదేరింది. ఆ తరిక్షంలో రెండుంబావు గంటలు ప్రయాణముచేసింది. ప్రయోగాత్మకంగా ఎగిరేవిమానము ఇంత ఎక్కువసేపు ప్రయాణము చేయడము ఇదే మొదటిసారి. ఆ రెండుంబావు గంటలలో ఆతడు చాలా పరీక్షలు జరిపాడు.

భారత రక్షణ దళముకోసమని నిర్మించిన విమానమిది. నిర్వహణ ఖర్చు చాలాతక్కువని అంటున్నారు. ఇటువంటి విమానాలు ఎక్కువగా తయారయితే బ్రిటన్- యూరప్‌ల మధ్య తక్కువఖర్చుతో ప్రయాణాలు చేసే అవకాశాలు ఎక్కువవుతవి. 1961 నాటికి యీ సౌకర్యము సమకూరుతుంది. ప్రయాణాలలో ఇంజను చెడిపోయే అవకాశాలను దీని నిర్మాణములో తగ్గించారు ఒకవేళ యేభాగమైనా చెడినా నిరపాయకరంగా ప్రయాణం సాగిస్తుంది "ఆవ్రో-748".

సైప్రస్ భవిష్యత్తు

బ్రిటిష్-సైప్రాయిట్ నాయకుల మధ్య అంగీకారం

నికోసియా, జూన్ 30

సైప్రస్ భవిష్యత్తును గురించి బ్రిటిష్- సైప్రస్ నాయకుల మధ్య ప్రస్తుతము జరుగుతున్న చర్చలు చాల వరకు ప్రధాన విషయాల్లో ఏకాభిప్రాయము, అంగీకారానికి చేరినట్లు గతరాత్రి అధికారికంగా ప్రకటింపబడింది

తంగెడబోటు ప్రమాదం విచారణ

హైద్రాబాద్, జూన్ 30

తంగెడబోటుప్రమాదాన్ని గురించి విచారించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముగ్గురు సభ్యుల కమిటీ జూన్ 26న తంగెడ, దాచేపల్లి గ్రామాలను జూన్ 28 న మట్టెపల్లి గ్రామాన్ని దర్శించి 45 మందినుండి సాక్ష్యాల్ని స్వీకరించారు. సాక్షులుగా బోట్‌మన్‌లు, ప్రమాదంలో నుండి బ్రతికిన వారు, పోలీసు, రెవెన్యూ అధికారులు, వి.డి.ఓలు, అర్చకులు వాజ్మూలాలిచ్చారు. దేవాలయట్రస్టీలుకూడా సాక్ష్యం ఇచ్చారు.

మరికొందరు ప్రముఖ వ్యక్తుల్ని పిలిపించి యీకమిటీ జులై 7 నుండి 9 వరకు సాక్ష్యం తీసుకొంటుంది ఈ కమిటీకి అధ్యక్షుడు శ్రీ మేడూరి నాగేశ్వరరావు.

పటేల్ పట్వారీల చర్యలు

ఖమ్మం జిల్లాలో పరిస్థితి

(మా.వి)

ఖమ్మం, జూన్ 30

గ్రామ పంచాయతీ ఎన్నికలూ, పంచాయతీ సమితులూ, జిల్లాపరిషత్ ఎన్నికల అనంతరంనుండి ఖమ్మం జిల్లా స్థితి చాలావరకు మెరుగుపడ్డది. కాని గ్రామస్థాయిలో పటేల్ లేక పట్వారీ వర్గాలవారి ప్రాబల్యం నిజాం పరిపాలనా కాలంనాటి పూర్వవ్యవహారాలూ, పద్ధతులూ వారి దమననీతి ఇంకా అక్కడక్కడా అత్యంత ఆక్షేపణ కరంగా ఉన్నట్లు ప్రజలు జిల్లా కాంగ్రెస్ సంఘానికీ ప్రభుత్వానికీ చేస్తూన్న విజ్ఞప్తుల ద్వారా తెలుస్తున్నది. గ్రామీణులైన అమాయిక పేద ప్రజానీకంపై ఏదో రకమైన ఒత్తిడిని, భూమి సంబంధమైన కుటిల ఎత్తుగడలు ఇంకా నిరాటంకంగా సాగిస్తూన్నట్లు తెలుస్తున్నది. అనేక చోట్ల తకావీ, స్మాల్ సేవింగ్స్ సొమ్మును దుర్వ్యయం చేస్తూన్నట్లు ఎన్నో వార్తలు వస్తూన్నాయి. గ్రామాల్లో వర్గాలను సృష్టించి, రాజకీయ పార్టీలలో అధికార పూర్వకంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా జోక్యం కల్పించుకొని వ్యవహరిస్తూన్నట్లు, పంచాయతీ సంఘాలు ఏర్పడ్డ కారణంగా గ్రామంలోని తమ నాయకత్వం దెబ్బతిన్నట్లు భావిస్తూన్నందువల్లభిరు కల్పించే అవరోధాల మూలముగా గ్రామాల్లో జరుగవలసిన అభివృద్ధి పనులు, రోడ్ల నిర్మాణం మొదలైనవి జరక్కుండా పోతూన్నవనీ విజ్ఞప్తులద్వారా తెలుస్తున్నది.

ఈ సందర్భంగా ఖమ్మం తాలూకా వల్ల ఆ గ్రామ కాంగ్రెస్ కమిటీ పట్వారీల చర్యలను గ్రహిస్తూ సమావేశంలో ఒక తీర్మానంకూడా చేసివున్నది. దాని ప్రతిని జిల్లాకాంగ్రెస్ సంఘానికి అందజేసింది. జిల్లా కాంగ్రెస్ సంఘం కూడా ఖమ్మం తాహశీల్దారు గారికి పై గ్రామోద్యోగుల చర్యలను గర్హిస్తూ సమగ్రమైన ఒక రిపోర్టును అందజేసినట్లు తెలుస్తున్నది.

కర్నూలులో పారిశుద్ధ్యం

పురపాలక సంఘం అశ్రద్ధపై పట్టణ కాంగ్రెసు అధ్యక్షుని విమర్శ

(మా. వి)

కర్నూలు, జూన్ 30

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా హైదరాబాదు ఏర్పాటైనప్పటినుండి కర్నూలునుండి మార్చబడినప్పటినుండి కర్నూలులో రహదారులు బొత్తిగా కనీసము రిపేరుకూడా చేయలేని పరిస్థితిలో పురపాలక సంఘ మున్నదంటూ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య ఒక ప్రకటనలో విమర్శించారు.

ఉస్మానియా కళాశాల రహదారి నరసింగరావుపేటలో కుమ్మరి వీధి తదితర రహదారులు,ఆయన ఉదాహరిస్తూ జోలాపురముకు హంద్రీనదిపై వంతెన (కాజ్‌వే)కూడా వేయలేని పరిస్థితిలో వున్నారని అన్నారు. కర్నూలులో బేసిక్ ట్రైనింగు కళాశాల, వైద్యకళాశాల, స్త్రీల, పురుషుల కళాశాలలు ప్రభుత్వ కార్యాలయాలు వుండినా కూడా కనీసము స్విమింగ్‌పూల్ క్రీడారంగస్థలము "టవర్" గడియారము యింకా పట్టణానికి కావలసిన అవసరాలు అందముగా ఆరోగ్యముగా అభివృద్ధి చేయలేక పోతున్నారు. మురికి కాలువల వల్ల అనారోగ్యము పెరుగుతున్నది. పేదలకు, హరిజనులకు ఇండ్ల స్థలాలు కేటాయించితే ఆరోగ్యముగా జీవించగలరు. ఈ విషయాలను అధికారంలో వుండే పురపాలక సంఘము కనీసము ప్రభుత్వానికి తెల్పుటకైనా ప్రయత్నించాలి ఆయన అని పేర్కొన్నారు.

అల్జీరియాలో శాంతి సాధన

ప్యారిస్, జూన్ 30

ప్యారిస్‌కు 80 మైళ్ళ ఆవల గల మెలున్‌లో అల్జీరియన్ తిరుగుబాటుదారుల ప్రతినిధులతో ఫ్రెంచి అధికారులు ఐదురోజులపాటు సంప్రదించడం పూర్తిఅయినది. ఇక ఫ్రెంచి తిరుగుబాటు దారులు యుద్ధ విరమణను గూర్చి డీగాల్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపడమే మిగిలిఉన్నది.

రాష్ట్రంలో లక్షమంది కేంద్ర సిబ్బంది సమ్మె

దేశానికి బయటి దేశాలవల ప్రమాదం సంభవిస్తే మాత్రం సమ్మె జరుగదని స్థాయీసంఘ ప్రకటన

హైద్రాబాద్, జూన్ 30

ఆంధ్రప్రదేశ్‌లోని కేంద్ర సిబ్బంది యూనియన్లు గత సాయంత్రం సమావేశమై జులై 11 నుండి సమ్మె జరపాలన్న నిర్ణయాన్ని ఆమోదించాయి.

ఈసమావేశములో రైల్వేల, తంతి తపాలాశాఖ, కేంద్ర పి.డబ్ల్యు.డి, కేంద్ర ఎక్సయిజ్,సివిల్ ఏవియేషన్, ఏ.జి. ఆఫీసు, ఇన్‌కంటాక్స్‌శాఖల సిబ్బంది యూనియన్లు పాల్గొన్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో లక్షమందికి పైగా కేంద్రం సిబ్బంది ఉంది. రాష్ట్రములో వీరంతా సమ్మెను నిర్వహించేందుకై ఒక స్థాయీసంఘము నిన్న ఏర్పాటు చేయబడింది. ఈ స్థాయీసంఘానికి ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి ఎన్నికయ్యారు.

కేంద్రోద్యోగుల డిమాండ్లను ఆమోదించాల్సిందిగా కేంద్రాన్ని కోరుతూ ఒకతీర్మానము చేయబడింది.

జీవనవ్యయ సూచిధరతో కరవు భృతినికలపాలనేడిమాండును కేంద్రం రిజర్వుబ్యాంకు, స్టేటుబ్యాంకు, హిందూస్థాన్ షిప్‌యార్డు, హిందూస్థాన్ ఏర్ క్రాఫ్ట్ సంస్థలలో అనువర్తింపజేసి కేంద్రోద్యోగులకు నిరాకరించడం విచిత్రంగా ఉందని శ్రీ సత్యనారాయణరెడ్డి అన్నారు. ఈ డిమాండు పైవేటు పరిశ్రమలకు సిమెంటు, వస్త్ర, పెట్రోలియం పరిశ్రమలకు కూడా వర్తింపజేయబడిందట.

దేశమంతటాగల 20 లక్షల కేంద్ర సిబ్బందిసమ్మె జరుగకుండా చూడవలసిందనీ జోక్యం కలిపించుకోవలసిందనీ ప్రధాని నెహ్రూకు ఆయన విజ్ఞప్తి చేశారు.

మన దేశానికి విదేశాల నుండి ఏమైనా ప్రమాదం సంభవించే పరిస్థితులలో మాత్రం కేంద్ర సిబ్బంది సమ్మె జరుగదని శ్రీ సత్యనారాయణ రెడ్డి ప్రకటించారు. ఒకవేళ సమ్మె కాలములో అలాంటి ప్రమాదం ఏర్పడితే సమ్మె విరమించబడగలదని కూడా ఆయన అన్నారు.

నాగపూర్‌కు శ్రీ చ్యవన్ రాక

నాగపూర్, జూన్ 30

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నూతన రాష్ట్రావతరణ తరువాత మొట్టమొదటిసారిగా నాగపూర్ వచ్చారు. ఆయన ఇక్కడ 1 న్నర దినం ఉంటారు.

నెహ్రూ ప్రకటనకు గ్రోమికో హర్షం

మాస్కో, జూన్ 30

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నిన్న సోవియట్ నాయకుల గౌరవార్థము కావించిన విందుసందర్భంగా భారతీయ విలేఖరులతోమాట్లాడుతూ రష్యా విదేశాంగమంత్రి ఆండ్రి గ్రోమికో ఇటీవల భారత ప్రధాని శ్రీ నెహ్రూ రష్యా నిరాయుధీకరణ ప్రతిపాదనలను బలపరిచినందుకుహర్షం వెల్లడించారు.

ఒరిస్సాకుసంబంధించిన మూడు అవినీతి కేసులు

శ్రీ దేశ్‌ముఖ్‌కు అందచేసినటుల మహంతే ప్రకటన

కటక్, జూన్ 30

భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఆర్. దాస్‌కు అందచేయవలసినదిగా శ్రీ సి.డి దేశ్‌ముఖ్‌కు అవినీతి అధికార దుర్వినియోగానికి సంబంధించిన మూడు కేసుల తాము పంపామని లోకసభలో గణతంత్ర పరిషత్ సభ్యుడగు సురేంద్ర మహంతే నేడు పత్రికల వారికి తెలిపాడు.

ఒరిస్సాలోని ముగ్గురు ప్రఖ్యాత వ్యక్తులకు సంబంధించినవి ఈ మూడు కేసులు. మహంతే వారిపేర్ల బయట పెట్టడానికి నిరాకరించాడు.

మునిసిపల్ శానిటరీ మేస్త్రీస్ సంఘం

రాజమండ్రి, జూన్ 30

ఆంధ్రరాష్ట్ర మునిసిపల్ శానిటరీ మేస్త్రీల సంఘ కార్యవర్గ సమావేశము జూలై 3వ తేదీన రాజమండ్రిలో గవర్నమెంటు ఆసుపత్రి రోడ్డులో యున్న టవున్ హాలులో జరుపబడును.

వేలం ప్రకటన

1960 సంవత్సరము జూలై 8, 9 తేదీలలో ఉదయము గం॥ 9ల నుండి మధ్యాహ్నము గం॥ 12ల వరకు యీ క్రింద నుదహరించబడిన వస్తువులను నల్లగొండ జిల్లాలోని నాగార్జున సాగరు ప్రాజక్టు విజయపురి నార్తులో చేరిన ట్రాన్స్‌పోర్టు మరియు హెవీమెషినరి సబ్ డివిజను కార్యాలయములందు బహిరంగముగా వేలము జరుపబడును.

(1) పాత బ్యాటరీలు (వివిధ వోల్టేజీ) (2) పాతటైరులు (వివిధ సైజులలో)

అమ్మకపు షర్తులు

(1) ప్రతివ్యక్తి వస్తువుల మొత్తము అమ్మకపు ధరలో 25 పాళ్ళు (నాల్గవ వంతు) పాటను అపుట తోడనే ముందుగా పైకము చెల్లించుటకు సంసిద్ధుడు కానిదే పాటకు అర్హుడుకాడు.

(2) అధికముగా వేలము పాట పాడిన వారే కొనుగోలు దారునిగా నిర్ణయింపబడును. మరియు యే విధమైన తగాదా వచ్చినా వస్తువులు తిరిగి అమ్మబడును.

(3) అమ్మకపు పైకము పూర్తిగా చెల్లించనిదే వస్తువులు విడుదల చేయరు.

(4) పై అధికారులనుండి దృఢమైన అమ్మకపు ఉత్తర్వులు జారీ చేయబడిన తేదీనుండి 15 రోజులలోపల వస్తువులన్నియు విడుదల చేయబడును. లేనిచో వస్తువులు తిరిగి అమ్మబడును. మరియు మొదట అడ్వాన్సుగా చెల్లించిన పైకము తిరిగి యివ్వబడదు.

(5) ప్రభుత్వపు వస్తువుల నష్టమునకుగాని, తగ్గుదలకుగాని వస్తువుల కొనుగోలు దారుడే బాధ్యుడు. అతనుగాని, అతని అనుమతి పొందిన మరియొకరుగాని వస్తువులను కాపాడుచు తీసుకొని పోవు వరకు చూచుచుండ వలెను.

ఎగ్జిక్యూటివ్ యింజనీరు
మెకానికల్ డివిజన్ నెం 2 రు
విజయపురి నార్త్.



శ్రీనగర్‌లో న్యాయశాఖా మంత్రుల సమావేశం

హైకోర్టులలో కేసులు త్వరిత గతిన విచారింపబడాలని ఆకాంక్ష

శ్రీనగర్, జూన్ 30

హైకోర్టులలో పేరుకొనిపోయిన కేసుల త్వరగా పరిష్కరించివేసే పద్ధతులను గూర్చి ఇక్కడ కేంద్రన్యాయ మంత్రి ఎ. కె. సేన్ ఆధ్వర్యంలో సమావేశమైన రాష్ట్రాల న్యాయ శాఖామంత్రులు చర్చించారు. వీరి సమావేశం మూడురోజులపాటు కొనసాగుతుంది. హైకోర్టులలో ఏ క్రిమినల్ కేసూ ఆరునెలలకన్నా ఎక్కువ కాలం, సివిల్ కేసు రెండేండ్లకన్నా ఎక్కువకాలం అపరిష్కృతంగా పడి ఉండరాదన్న తమ పూర్వాభిప్రాయాన్ని న్యాయశాఖామంత్రులు పునరుద్ఘాటించారు. తొమ్మిది హైకోర్టులలో 2 సంవత్సరాలకన్నా ఎక్కువ కాలం నిలువఉన్న కేసులసంఖ్య పెరిగినది. అలహాబాద్ హైకోర్టులో విచారణలో ఉన్న కేసుల సంఖ్య 18081 నుండి 20521 కి పెరిగినది.

చిన్నతరహా పరిశ్రమల ఆర్థిక సదుపాయాలు

చర్చాగోష్ఠి వివరాలు, పత్రాల ప్రచురణ

బొంబాయి, జూన్ 30

రిజర్వుబ్యాంకు అధ్వర్యాన 1959 జులైలో హైద్రాబాదులో చిన్నతరహా పరిశ్రమలకు ఆర్థిక వసరులు అనే విషయమై జరిగిన చర్చాగోష్ఠి వివరాలను, రిజర్వు బ్యాంకు వారు తయారుచేయించి సభ్యులకు పంచిపెట్టిన వివరణ పత్రాలను రిజర్వు బ్యాంకువారు రెండు సంపుటాలలో ప్రచురించారు

చిన్న తరహా పరిశ్రమలకు సంబంధించిన సమస్త సమాచారం ఇందులో వుంది. చర్చాగోష్ఠిలో పాల్గొన్న బ్యాంకర్లు. పారిశ్రామికులుమొదలైన వారు వెలిబుచ్చిన అభిప్రాయాలు కూడా యీప్రచురణలో సవివరంగా పొందుపరచబడ్డాయి. చిన్నతరహా పరిశ్రమలకు ఇచ్చే రుణాలకు గ్యారంటీపథకాన్ని ప్రవేశపెట్టాలన్నది చర్చాగోష్ఠి ప్రధాన సిఫార్సులలో ఒకటి. భారత ప్రభుత్వం ఇప్పుడే పథకాన్నిప్రయోగాత్మకంగా రెండేళ్ల కాలం మంజూరుచేసింది. 1960 జూలై 1 నుంచి ఇది అమలులోకి వస్తుంది. చర్చా గోష్ఠి చేసిన ఇరతసిఫార్సులను పరిశీలక బృందాలు లేదా ప్రత్యేక సంఘాలు పరిశీలిస్తున్నాయి.

ఈప్రచురణ ప్రతులను యీ క్రింది చిరునామానుంచి వెల చెల్లించి తెప్పించుకోవచ్చును. అడ్మినిస్ట్రేటివు ఆఫీసరు ఎకనమిక్ డిపార్టుమెంటు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా పి. టి. నెం. 1030 బొంబాయి-1.

హిందుస్థాన్ మెషిన్ టూల్స్ ఫ్యాక్టరీ

బెంగుళూరు, జూన్ 30

ఇక్కడికి సమీపంలోగల జలహాల్లిలో ఉన్నట్టి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే హిందుస్థాన్ మెషిన్ టూల్స్ ఫ్యాక్టరీ నాలుగు సంవత్సరాలలోగా స్వయం చాలక స్థితిలోనికి వచ్చినది.

ప్రభుత్వం నుండి ఎట్టి సహాయాన్ని ఆశించకుండానే ఉత్పాదక శక్తిని వెయ్యి మెషిన్‌ల నుండి రెండువేల మెషిన్‌లకు పెంచగలిగినది. యంత్రాల ఉత్పత్తిని పెంచడంతో వాని ధరలు గూడా తగ్గించబడినవి.

పరిపాలనా సంస్కరణ సంఘం

హైద్రాబాద్, జూన్ 30

పరిపాలనా సంస్కరణ సంఘ ప్రజాసంబంధ కమిటీ జూన్ 25న వ్యవసాయ కార్యదర్శి ఉపసంఘఅధ్యక్షుడు అయిన శ్రీ ఐ. జి. నాయుడు గదిలో సమావేశమై వారికి సంబంధించిన పనికి యెట్టి పద్ధతి అవలంబించాలో చర్చించారు. ప్రభుత్వ వివిధ శాఖలలో తగు విధముగా ప్రజా సంబంధాలు పెట్టుకొనే విషయములో ప్రజల అభిప్రాయాలను ఆహ్వానించాలని నిశ్చయించినది. ఈవిషయముపై ప్రజాభిప్రాయాన్ని పరిశీలించేందుకుగాను యీ సంఘము వరుసగా కొన్ని సమావేశాలను చేయవలసి వస్తున్నది. ఈ విషయములో తమ అభిప్రాయాలను ఉపసంఘము ముందు తెలుపగోరినవారు ఈ ఉపసంఘ సమావేశకర్తగా ఉన్న ఇన్ఫర్ మేషన్, ప్రజా సంబంధ డైరెక్టరు శ్రీ నరేంద్ర లూథర్‌కు అందజేయవచ్చు.

కో ఆపరేటివ్ ట్రైనింగ్ కాలేజి వార్షిక దినం

హైద్రాబాద్, జూన్ 30

హైద్రాబాద్ కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షుడు శ్రీమాధవరావు అన్వారీ అధ్యక్షతన నిన్న ఉదయం లింగంపల్లిలో "కో ఆపరేటివ్ ట్రైనింగ్ కాలేజి, హాస్టల్ దినవం" జరుపబడినది. కొంతమంది శిక్షణ పొందుతున్న వారికైనా శ్రీ అన్వారీ, హైద్రాబాద్ కేంద్ర సహకార సంఘం నివాస వసతులు కల్పించినందులకు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ ఇక ముందైనా ఇట్టి వసతులు శిక్షణ పొందువారికందరికీ కల్పిస్తారని ఆశిస్తున్నామన్నారు. శ్రీ అన్వారికి సన్మాన పత్రము సమర్పిస్తూ, వారట్టి హాస్టలులో ఉండుటవలన సోదర, సహకార భావాలతో మెలగడమేగాక సహకార భావనను జీర్ణం చేసుకున్నామన్నారు. ఎక్స్‌ట్రాకరికులర్ కార్యక్రమాలలోను, విద్యార్జనలోను, సర్వతోముఖాభివృద్ధి చూపినందులకువిద్యార్థులను శ్రీ అన్వారీ అభినందించారు.

స్వస్తిక్ మ్యానుఫ్యాక్చరర్స్‌కు 4 బహుమతులు

హైద్రాబాద్, జూన్ 30

ఈ మధ్యనే న్యూఢిల్లీలో జరిగిన "ప్రపంచ వ్యవసాయ ప్రదర్శన" సందర్భంలో భారత విభాగములో పోటీకి పెట్టబడినఅభివృద్ధినొందినవ్యవసాయపనిముట్లలో హైద్రాబాద్‌లోని స్వస్తిక్ మ్యానుఫ్యాక్చరర్స్‌తయారు చేసిన పనిముట్లకు 4 ప్రథమ బహుమతులు లభించినవి. జులై 5వ తేదీన యూనియన్ వ్యవసాయ మంత్రి డా॥ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ చే న్యూఢిల్లీ కృష్ణభవన్‌లో జరుపబడు బహుమతి ప్రదానోత్సవానికి ఫర్మ్ మ్యానేజింగ్ ఏజంటైన శ్రీ ఎస్. ఆర్. గుంటికి, బహుమతులను తీసికొనుటకు రావలసినదిగా ఆహ్వానమందినది.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె అనివార్యమా?

కలకత్తా, జూన్ 30

ప్రభుత్వమువద్ద నుండి ఏ విధమైన పిలుపు రానిదే జులై 11 అర్ధరాత్రి నుండి జరుగు సమ్మె ఆగదని మొన్న కలకత్తా మైదానములో జరిగిన సభలో కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘంవారు ప్రకటించారు.

కేంద్ర ప్రభుత్వము, ప్రధాని మున్నగు వారందరూ ప్రజలను మోసము చేస్తున్నారని ఈ సంఘ ప్రతినిధులు ఆరోపించారు. కౌన్సిల్ చే తయారు చేయబడిన ఆరు పరతులను నెహ్రూవద్దకు తీసికొనిపోగా వారికి ఇంటర్ వ్యూ ఇవ్వనిరాకరించారని ఒక తీర్మానములో తెలియజేశారు.

ప్రతిపాదించబడిన అన్ని తీర్మానములు ఆమోదింపబడేవరకూ ఉద్యోగులందరూ యీ సమ్మెలో పాల్గొనాలని కౌన్సిల్ కోరింది.

అవనిగడ్డలో స్టేటు బ్యాంక్ బ్రాంచి ప్రారంభోత్సవం

అవనిగడ్డ, జూన్ 30

దివి తాలూకా ముఖ్యకేంద్రమైన అవనిగడ్డలో స్టేటు బ్యాంక్ బ్రాంచికి బందర్ పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు 21వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. గత పది సంవత్సరాలనుంచి అవనిగడ్డలో వుంటున్న స్టేటు బ్యాంక్ "పే" ఆఫీసును బ్రాంచిగా మార్చారు.

బ్రాంచి ఏజంటు శ్రీ పి. వి. సుబ్బారావు యీ బ్యాంకు రైతులకు వ్యాపారస్థులకు పరిశ్రమ సంస్థలకు యే విధంగా సహాయము చేస్తున్నది వివరించి చెప్పారు.

వచ్చిన వారిలో పదిమందికరెంటు యెకౌంటు, ఇరువదిమంది సేవింగ్స్ యెకౌంట్లువేసి ప్రారంభించారు. (ఒ-వి)

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

శనివారం జులై 2

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 (విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15హిం-వా, 8-30 బాలానందం 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి (విజయవాడనుండిరిలే) 1-30 లలిత్ సంగీత్ 1-50 తె-వా, 2-00 వయొలిన్: నిలయవిద్వాంసుడు 2-10 ఉ-వా, 2-20 బొమ్మరిల్లు (విజయ వాడనుండి రిలే) 3-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" 7-00 తె వా, 7-15 ఘజల్ 7-30 విజయవాడ వలె 7-40 విజ్ఞానశాస్త్ర సమీక్ష (ఉర్దూ) 7-50 ప్రేతల ఉత్తరాలకు జవాబులు 8-00 ఆంగ్లంలో ప్రసంగం 8-15 శాస్త్రీయసంగీత్ 8.30(ఢిల్లీనుండిరిలే) 8-40 విరామ సంగీతం 8-45 నేటి ప్రసంగము 8-55 విరామ సంగీతం 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 భారతదేశపు సంగీతము (ఢిల్లీ నుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ప్రసారసమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 వయొలిన్: నిలయ విద్వాంసుడు 2-20 హైదరాబాద్ ఎ వలె, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30హైద్రాబాద్ ఎ వలె, 7-40 లలితసంగీత్ 7-50 హైదరాబాద్ ఎ వలె 9-15 విజయవాడవలె 9-30 హైద్రాబాద్ ఎ వలె, 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 ఎమ్. అణ్ణామలై నాయకర్ 7-45 సంగీతశిక్షణ 8-00 అం-వా, 8-15 హిం- వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 "వనితావాణి" 1-30 వాద్య సంగీతం 1-50తె-వా, 2-00 పిల్లలకు సంగీతశిక్షణ 2-20 బొమ్మరిల్లు 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 మన ఆర్థిక పురోగమనము: ప్రణాళికలు, ప్రసంగము, బులుసు వెంకటసుబ్బారావు 7-40 ఫిల్మ్ సంగీతం 8-00 ఎస్. అణ్ణామలై నాయకర్ 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 లలిత సంగీతం, 9-00 అం-వా, 9-15 వంటింట్లో దొంగ నాటక రచన: బందా 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము(ఢిల్లీనుండిరిలే),11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

4 వ సంయుక్త వారము

ఏసియాటిక్ ప్రొడక్షన్స్

పతంగ్

తా॥ రాజేంద్రకుమార్, మాలాసిన్హా' ఉల్హాస్, రాజ్‌మెహర, అచల, మనోరమ, రణ్‌ధీర్, ఓంప్రకాశ్.

దిల్ షాద్

హైద్రాబాద్.

లిబర్టీ

హైద్రాబాద్.

ఆటలు: 3-15, 6-00, 9-30 గం॥

శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

(Nima)

వాతావరణ వార్తలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, జూన్ 30

(వల్లా ఒక్కంటికి 120 శేర్లు)

దొడ్డు బియ్యం	57-8-0	62-0-0
నెంబర్ 1 కొ॥	60-8-0	65-8-0
సాంబర్లు పా॥		
కొత్తసాంబర్లు	73-0-0	78-0-0
నూకలు	37-0-0	46-0-0
వరంగల్ సాం. పా॥		
కందులుపెద్దవి కొ॥	51-8-0	55-0-0
కందులుచిన్నవి కొ॥	44-0-0	47-8-0
మినుములు	49-8-0	53-0-0
పెసగలు	46-8-0	47-8-0
బెల్లం	51-0-0	60-0-0
పెసళ్ళు కొ॥	47-0-0	53-0-0
తెల్లఉన్నలు	48-0-0	52-8-0
పచ్చఉన్నలు	46-12-0	47-40-0
మిరపకాయలు	215-0-0	290-0-0
పసుపు	116-0-0	125-0-0
ఇల్లిగడ్డ కొ॥	12-0-0	14-4-0
చింతపండు కొ॥	86-0-0	110-0-0
నల్లవులువలు	39-8-0	40-4-0
తెల్లనువ్వులు	125-0-0	139-0-0
పద్దలు	45-0-0	47-0-0
పెద్ద కందిపప్పు	74-0-0	78-0-0
చిన్న కందిపప్పు	64-0-0	68-0-0
సెనగపప్పు	56-0-0	57-0-0
పెసరపప్పు	70-0-0	72-0-0
మినుపపప్పు	70-0-0	72-0-0
ఆముదాలు	73-8-0	74-0-0
లంకపిండి	50-0-0	50-8-0
ఇలాతికాయ చి॥	68-0-0	74-0-0
యెర్రనువ్వులు	115-0-0	120-0-0
యెర్రబొబ్బర్లు	52-0-0	53-8-0
(12 శేర్ల మణుగు)		
అల్లం	9-0-0	10-0-0
యెల్లిగడ్డ	5-0-0	6-8-0
పల్కునూనె	20-2-0	20-40
ధనియాలు	15-8-0	18-0-0
బన్సిగోధుమలు	70-0-0	80-0-0
కుస్మలు	63-0-0	66-0-0
ఆలుగడ్డ	4-6-0	4-8-0

ఈప్రకారము యీరోజు అయిధరలు వ్రాయించాము. గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

6 వ సంయుక్త వారం

కమాల్ అమ్రోహీస్

దిల్ అప్నా ఔర్ ప్రీత్ పరాయి



తా॥ మీనాకుమారి, రాజ్‌కుమార్, ఓంప్రకాష్, నాదిరా, పద్మి.

దర్శకత్వం:- కిషోర్ సాహు.

సంగీతం:- శంకర్ జైకిషన్.

రాయల్

హైద్రాబాద్.

మినర్వా

సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

(Trupix)

3 వ మహత్తరవారం

పద్మశ్రీ వారి

"శ్రీ వెంకటేశ్వర మాహాత్మ్యం"

ఎన్. టి. రామారావు. సావిత్రి.

జగత్ టాకీస్

సైదాబాద్, హైద్రాబాదు.

ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥

(Nima)

మీరు ఈ నెల ప్రీమియం చెల్లించాలి కదూ?

అయితే, సకాలములో చెల్లించండి.

డబ్బులో కూడా ప్రీమియం నోటీసు ఆరపరచండి. ప్రీమియం నోటీసు మీకు అందకపోతే దాని కోసం మీరు ఆగవద్దు. ఈ క్రింది వివరాలు తెలుపుతూ వెంటనే ప్రీమియం చెల్లించండి:

- మీ పట్టా నెంబరు
- గడువు తేదీ
- పట్టా జారీ చేసిన కార్యాలయము
- చెల్లించు విధము — మాసవారీ/త్రైమాసికము/అర్ధ సం॥రం/సాలీనా

జీవిత భీమా — మీరు భీమా చేసిన నాడే మీకు రక్షణ కలుగుతుంది

asp/LIC/ad 14 TEL

నేడే 3-30 నుండి మహత్తరమైన విడుదల

బాలకృష్ణుని లీలల చిత్రించిన ఉత్తమ వినోద రసగాథ.

రూప్‌వాణి ఫిలిమ్స్

గోకుల్-కా-చోర్

(కలర్ నృత్యములు)

తా॥ కుమ్‌కుమ్, హీరాలాల్, మనోరమ, రతన్‌మాల, సులోచన.

దర్శకత్వం

వసంత్ పెయింటర్

సంగీతం

సుధీర్

దీపక్ మహల్

హైద్రాబాద్

పిక్చర్‌హౌజ్

ఎ. సి. గార్డ్స్

ఆటలు: 3-30, 6-30, 9-30

దిల్‌షాద్ ప్రయివేటు లిమిటెడ్ విడుదల.

[Nima]

5 వ మహత్తరవారం

ఇంపైన సంగీతముతో కుటుంబములకు అత్యుత్తమ వినోద చిత్రము

తా: రమణమూర్తి, చలం, రాజనాల, మిక్కిలినేని, దేవిక, మీనాకుమారి

మనోహర్ సికింద్రాబాద్.

ఆటలు: 3-00, 6-00 మరియు 9-30 గం॥

మరియు లక్ష్మి-వరంగల్. తీరంధాజ్-కరీంనగర్.

తదుపరిమార్పు:- భారత్-మహబూబ్‌నగర్.

—పూర్ణారిలీజ్.

(Nima)

పసందైన 10 వ సంయుక్త వారము

గురుదత్ సమర్పించు

చౌధ్వీకా చాంద్

తా॥ వహీదారెహమాన్, గురుదత్, జానీవాకర్.

దర్శకత్వం: ఎమ్. సాదిక్.

సంగీతం: రవి.

శ్రీ భాత్ హైద్రాబాదు.

అలంకార్ సికింద్రాబాదు.

ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

(Trupix) — జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

తళ తళ మెరిసే పై మెరుగులకు...

కార్బొరండమ్ యూనివర్సల్ గరుకు కాగితములు శ్రేష్టమైనవి

అత్యధికమైన ఖచ్చితానికి మొదటిరకపు తళతళ మెరిసే పై మెరుగులకు భారీ పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు కూడా కార్బొరండమ్ యూనివర్సల్ వారి శ్రేష్ఠమగు గరుకు కాగితములనే (అబ్రేజివ్స్) ఉపయోగిస్తున్నారు. ఇవి అతి త్వరతో శ్రేష్ఠమైన సరకుల తయారీకెగాక చౌకగా తయారు చేయుటకు కూడా ఉపకరిస్తాయి.

గరుకు కాగితములు (అబ్రేజివ్స్): ఫ్లింట్ (ఇసుక), గార్నెట్, ఎమరీ, 'అలాక్సైట్', సిలికాన్ కార్బైడ్, రోల్స్, బెల్టులు, డిస్కులు, మరియు ఏవిధముగా అవసరపడునో అలాగు కాగితములుగానూ, గుర్వలుగానూ దొరకును. మరియు సిలికాన్ కార్బైడ్ వాటర్‌ప్రూఫ్ గరుకు కాగితములుకూడ తయారుచేయబడుతున్నవి.

Z-559TG

Ajax

కార్బొరండమ్ 'యూనివర్సల్ లిమిటెడ్,

హెడ్ ఆఫీసు: 52/53, జహంగీర్ స్ట్రీటు, మద్రాసు-1.

టెలిఫోను: 2941 (4 లైనులు) కార్ఖానా: తిరువత్తియూర్.

మద్రాసు, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళ, రాష్ట్రములకు డిస్ట్రిబ్యూటర్స్:-

మెసర్స్: ఆర్. సుబ్బరామన్ & కంపెనీ ప్రైవేట్ లి., "వాన్‌గార్డుహౌస్" 11/12, సెకండ్ లైన్ బీచ్, మద్రాసు-1

ఫోన్: 3590. తంతి: ABRASIVES.

బ్రాంచి: 141, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 74212. తంతి: ABRASIVES.

ట్రాంక్ టెలిఫోన్

తగ్గింపు రేట్లు

1960 జూలై 1 వ తేదీ నుండి అమలు

వేళ			రేటు
00.00	నుండి 05.00	గం.	- పూర్తి రేటు
05.00	నుండి 06.00	గం.	- పూర్తి రేటులో 40%
06.00	నుండి 09.00	గం.	- పూర్తి రేటులో 70%
09.00	నుండి 19.00	గం.	- పూర్తి రేటు
19.00	నుండి 22.30	గం.	- పూర్తి రేటులో 70%
22.30	నుండి 24.00	గం.	- పూర్తి రేటులో 40%

పై రేట్లు ఆదివారాలు, టెలిగ్రాఫ్ సెలవురోజులలో తప్ప మిగతా రోజులలోనే.

ఆదివారాలు, టెలిగ్రాఫ్ సెలవురోజులలో ఛార్జీలు

00.00	నుండి 07.00	గం.	- పూర్తి రేటు
07.00	నుండి 24.00	గం.	- పూర్తి రేటులో 50%

తంతి - తపాలా శాఖ

DA 60/134

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, జూన్ 30

పారంభం	31.	09
ముగింపు	31.	07

సివిల్ ఎవియేషన్ డిపార్టుమెంట్

బేగంపేట విమానాశ్రయంలో 1960 ఆగస్టు 1 వ తేదీనుండి ఒక సంవత్సరముకాలము గడ్డి కోయుటకు కౌలుహక్కును ఏరోడ్రోమ్ ఆఫీసర్, కార్యాలయము బేగంపేట వద్ద 15-7-1960 ఉదయము 11-0 గం. బహిరంగవేలమువేయబడును. సంబంధించినపాటదారులు కౌలు నిబంధనల పూర్తి వివరములను పై కార్యాలయమునుండి ఉ॥ 11-0 నుండి సా॥ 4-0 గం॥ మధ్యన పొందవచ్చును.

DA-100 (82)

చౌక ఆహారప్యాకెట్లు

ప్రయాణికుల సౌకర్యార్థము సెంట్రల్ రైల్వేలోని దిగువ స్టేషనుల యందు చౌకధరలకు శాకాహార మరియు మాంసాహారపు ప్యాకెట్లు అమ్మబడును.

అమ్లు, ఔరంగాబాద్, బల్హార్షా, భూసావల్, ధోండ్, దౌండ్, కర్జత్, పాట్టు, ఇటార్సి, జాల్నా, జబల్పూర్, కట్ని, కాజీపేట్, కుర్దువాడి మన్మాడ్, నాసిక్ రోడు, నాగపూర్, పూర్ణా, చాందా, నికింద్రాబాద్, షాబాద్, షోలాపూర్, వాడి, వార్ధా, ఝాన్సి, మథురజంక్షన్, ఇగత్‌పురి మరియు పూనా.

శాకాహారములో కలిగియున్న ప్యాకెట్లు సాంబార్ బాత్ లేక పెరుగుబాత్ లేక రైస్ అండ్ బజ్జి లేక పూరి అండ్ బజ్జి మరియు మాంసాహారములో మటన్ బిర్యాని ఆహారప్యాకెట్లు లేక మటన్ అండ్ చపాతీస్ శాకాహారపు ప్యాకెట్లు ప్రతిది 25 నయాపైసలకు మరియు మాంసాహారపు ప్యాకెట్లు ప్రతిది 37 న. పై. దొరుకును. వివిధ ప్రాంతములలో ప్రఖ్యాతిగల రకములు పదార్థములు ఆయాప్రాంతములలో అమ్మకమునకుగలవు.

సెంట్రల్ రైల్వే.

లేఖాపత్రిక

సిటీ హరిజన హాస్టల్స్

ఆర్యా!

ఉభయ నగరాల్లోని వివిధ కళాశాలలు తెరిచి యిప్పటికప్పుడే 20 రోజులు కావస్తున్నది. మొత్తం తెలంగాణా తొమ్మిది జిల్లాలనుండి వచ్చి కాలేజీ చదువులు చదువు విద్యార్థులకు ఒకే ఒక్క హాస్టలు వుంది. ఈ హాస్టల్‌లో ప్రవేశమునకు దరఖాస్తులు పెట్టు ఆఖరుతేదీ జూలై 22. ఆపైన కమిటీవారు, ఇంటర్వ్యూ ఏర్పాటు చేస్తారు. అందులో సెలెక్టు అయిన విద్యార్థులకు మాత్రమే హాస్టల్ సౌకర్యం వుంటుంది. ఈ కర్మకాండ అంతా పూర్తి అయ్యేసరికి ఆగస్టు వస్తుంది.

అయితే సుమారు నెల వదిహేను రోజులదాకా యీ బీద హరిజన విద్యార్థులంతా పరాన్న భుక్కులై పరాయి పంచల్లో కాలక్షేపం చేయవలసి యుంటుంది. హైద్రాబాద్ అంటే మామూలీ పల్లెటూరో కాదూ కాదు. ఇక్కడ జీవించడం ఎంతటివానికైనా తలప్రాణం తోకకు వస్తుంది. అందులో ఇదివరకు పట్నముతో పరిచయంలేని బీద అమాయిక విద్యార్థులు అడుగడుగునా మోసాలను, దొంగతనాలను ఎదుర్కోవలసి వుంటుంది.

కావున సత్వరమే పతత్సంబంధీకులైన అధికారులు విద్యార్థులు పడే యీ యమయాతనలనుండి గట్టెక్కించుటకు సాధ్యమైనంత త్వరలో జులై మొదటివారంలో హాస్టలువసతి కల్పిస్తారని ఆశిస్తున్నాను. ఇట్లు

నెమ్మికంటి సోమన్న

కోరుట్లవద్ద విచిత్రమైన రాళ్లు

ఆర్యా!

కోరుట్లలో బావి త్రవ్వగా గాజు వలెఉన్న రాతులు కనబడ్డాయి.

ఈ రాతులు పగలగొట్టిన కర్పూరపు బిళ్ళలవలె అగుపడుచున్నవి. పరిభుత్వ భూగర్భ పరిశోధకులు, ఈ రాతులను పరిశీలించగలరని నమ్ముచున్నాను.

ఇట్లు

బాస నారాయణ

మహా పంజాబ్ సమితి అధ్యక్షుని అరెస్టు

లుధియానా, జూన్ 30

మహా పంజాబ్ సమితి అధ్యక్షులు ప్రేమ్‌చంద్ గుప్తను నిన్నరాత్రి పోలీసులు తమ కస్టడీలోనికి తీసుకున్నారు ఈతను ప్రధాని నెహ్రూవద్దకు ఒక ప్రతినిధివర్గాన్ని తీసుకొని వెళ్ళదలచారు.

బందరు డిపోలో మరమ్మతు లేకుండా పడిఉన్న బస్సులు

30 వరకూ ఉన్నాయనీ, వాటిని సర్వీసులో పెట్టించాలనీ పట్టణ కాంగ్రెసు అభ్యర్థన

బందరు, జూన్ 30

బందరు పట్టణ కాంగ్రెసు సంఘ కార్య నిర్వాహక వర్గము డా॥ రాళ్ళపల్లి అచ్యుత రామయ్య అధ్యక్షతన యిటీవల సమావేశమై బందరు ఆర్. టి. సి. డిపోలో చాలా బస్సులు (సుమారు 80కి పైగా) చెడిపోయి వున్నవనీ అంటే 15 లక్షల రూపాయల పైచిలుకు వృథాగావున్నదనీ ప్రజలకు ఇన్ని బస్సులు సర్వ్యులేమలో లేకపోవుటవలన చాలా యిబ్బంది కలుగుచున్నదనీ ప్రభుత్వమువారు తగు చర్య వెంటనే తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించింది.

రాబర్టుసన్ పేట కోనేరు ప్రాంతాన్ని ప్రజలు అనారోగ్య కరంగా వినియోగించుటో కుంటా చూడాలనీ ఫుట్‌పాత్‌లపై అడ్డంకుల్ని తొలగించవలయాలనీ డి. ఎస్. పి. కి సూచిస్తూ కూడా తీర్మానించారు.

సర్వసభ్య సమావేశము

బందరు పట్టణ కాంగ్రెసు సంఘ సర్వసభ్య సమావేశము యీ నెల 20 వ తేదీన జరిగి 1960-61 సంవత్సరమునకు ఒక గుమస్తాను నియమించుటకు ప్రచారము, లైబ్రరీ, స్టేషనరీ, వార్షిక జన్మదినోత్సవములు వగైరా ఖర్చులకు 1200 రూపాయలు అంచనా ఆమోదించ బడింది.

అనుబంధ సంస్థల ఏర్పాటుకు కార్యకర్తలు అభిమానులు పరిశ్రమలదారులు ఇతర సంస్థలు వగైరా లిస్టు తయారు చేసి 15 రోజులలో కార్యదర్శి అందజేయవలయునని కూడా నిర్ణయించ బడింది.

మునిసిపల్ మీటింగు

26వ తేదీ సాయంత్రము శ్రీసన్నాల వేణుగోపాలరావు అధ్యక్షతన మునిసిపల్ మీటింగు జరిగెను. కార్యక్రమము ప్రారంభించక మునుపు మునిసిపల్ సివిల్ ఇంజనీరు శ్రీ కోళా వెంకటేశ్వరరావు తనకు కడప ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆఫ్ హెల్తు)గా ప్రమోషనై నందుకు టీపార్టీ యిచ్చిరి. పలువురు కౌన్సిలర్లు సివిల్ ఇంజనీరు పట్టణమునకు చేసిన సేవను ప్రశంసిస్తూ ఉపన్యసించిరి.

మునిసిపాలిటీకి బిల్డింగు కట్టుటకు గాను అప్పు సందర్భములో రిన్యూ చేయుటకుగాను ముఖ్య మంత్రి దగ్గరకు రాయబారము వెళ్ళుటకు చైర్మన్‌కు, శ్రీ పిన్నకోట వెంకటస్వామి నాయుడు కథికారమిస్తూ తీర్మానము గావించబడింది.

విరమణోపాధ్యాయ సంఘ ద్వితీయసభ

ఇటీవల శ్రీ చిట్టా బాలకృష్ణ శాస్త్రి అధ్యక్షతను ఆంధ్ర ట్యుటోరియల్ కాలేజిలో విరమణోపాధ్యాయ సంఘ ద్వితీయసభ జరిగెను. అన్ని పాఠశాలలలోని ఉపాధ్యాయులకు సర్వీసు 55 నుండి 60 సంవత్సరములకు పెంచవలసినదిగా ప్రభుత్వమును కోరుచు తీర్మానించిరి. శ్రీ కోగంటి మల్లికార్జునరావు శ్రీ రాం వీరబ్రహ్మకవి ఉపన్యసించిరి.

(మా.వి.)

కాంబోడియాలో నూతన మంత్రి మండలి

పోంపెన్, జూన్ 30

ఈమధ్య కాంబోడియా అధిపతిగా ఎన్నికైన ప్రిన్స్ సిహోనౌక్ పోప్రోంగ్‌ను ప్రభుత్వాన్ని ఏర్పరచవలసినదిగా కోరారు.

ప్రిన్స్ సిహోనౌక్ అధిపతిగా ఎన్నికైన సందర్భంలో పోప్రోంగ్ ప్రధాని పదవికి రాజీనామాఇచ్చారు.

నూతన వైశ్యోన్నతపాఠశాల

నిజామాబాద్, జూన్ 30

శ్రీనూతన వైశ్యఉన్నత పాఠశాల 15 వ వార్షికోత్సవము ఈనెల 28 వ తేదీన జరిగినది. ఉదయం శ్రీ చింతకుంట ధర్మరాజుగుప్త పతాకోత్సవము జరిపిరి. పాఠశాలాభివృద్ధికి తోడ్పడి రాష్ట్రమంతటికి ఆదర్శప్రాయమగు పాఠశాలగానొనర్చుటకు కృషిచేయవలసినదిగా అందరిని ఉద్బోధించిరి.

సాయంకాలము జరిగిన బహిరంగ సభకు జిల్లాజడ్జీ శ్రీ యలమర్తి వెంకటేశ్వరగుప్త అధ్యక్షత వహించిరి. కార్యదర్శి శ్రీముక్కా చంద్రశేఖరగుప్త పాఠశాల నివేదికను చదివిరి. జిల్లా విద్యాశాఖాధికారగు శ్రీ వి. రాధాకృష్ణమూర్తి పారితోషికాలు వితరణ చేసిరి. జిల్లా కలెక్టరు శ్రీ జి. యస్ రెడ్డి, శ్రీపార్థి రాములుగుప్త, శ్రీపండరినాథ్ గుప్త ఉపన్యసించిరి. పిల్లలకు బహుమాన ప్రదానము జిల్లా జడ్జీచే గావింపబడెను. వినోద కార్యక్రమానంతరము సభ జయప్రదముగా ముగింపబడెను.

టిబెటులో జరుగుతున్న ఘర్షణలు

చైనాఆధిపత్యానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమని యు. ఎస్. వ్యాఖ్య

వాషింగ్‌టన్, జూన్ 30

టిబెట్‌లో చైనీస్ కమ్యూనిస్టులు జరుపుతున్న చర్యలపై యు. ఎస్. స్టేట్ శాఖ ఒక ప్రకటన చేస్తూ టిబెట్ ప్రజలు ఒంటరిగా చైనీసు కమ్యూనిస్టుల పిడికిలినుండి విముక్తి పొందడానికి మొదటి నుండి పోరాడుచున్నారని ఈమధ్య టిబెటు ప్రజలు, చైనీస్ చైనికులమధ్య జరుగుతున్న ఘర్షణలు ఆ ప్రతిఘటనోద్యమంలోని భాగంమాత్రమేననిచ్యాఖ్యానించినది. చైనీసు కమ్యూనిస్టులు టిబెటును పూర్తిగా తమ గుప్పిటిలోనికి తెచ్చుకొనలేకపోతున్నారని ఈ సంఘటనలు బయటి ప్రపంచానికి వ్యక్తం చేస్తున్నాయని స్టేటు శాఖ వివరించినది.

మడ్గాస్కర్‌కు సమితి సభ్యత్వం

న్యూయార్క్, జూన్ 30

క్రొత్తగా స్వాతంత్ర్యం పొందిన మడ్గాస్కర్‌కు సమితిలో సభ్యత్వమివ్వడానికి భద్రతామండలి నిన్ననే నిర్ణయించినది.

మడ్గాస్కర్ స్వాతంత్ర్యము పొందినాలుగు రోజులైనది. ఇది ఇప్పుడు మలగాసీ అని వ్యవహరింపబడుతుంది. ఇది సమితిలో 88వ రాజ్యంకాగలదు.

జ్ఞాపకముంచుకోండి!

జులై 8 గొప్పవిడుదల

రావల్ ఫిలిమ్స్

కాలేజీ - గర్ల్

కాలేజీ - గర్ల్

కాలేజీ - గర్ల్

భారతీయ బాలికలకు ఒక నూతనాధ్యాయం

తా: వైజయంతిమాల, పద్మిని కపూర్, రాజ్ మెహర, పూర్ణిమ, తబసుమ్, నానాపాల్‌సికర్, ఓంప్రకాష్.

సంగీతం: శంకర్ జైకిషన్.

రచన: రాజేంద్రకృష్ణ.

దర్శకత్వం: టి. ప్రకాష్‌రావు.

దిల్ షాద్ హైద్రాబాద్ అజంతా సికింద్రాబాద్

భమ్రియా విడుదల.

(Nima)

నాయీ బ్రాహ్మణసభ

జాతి బీదపిల్లలకు ఉచిత పుస్తకముల పంపిణీ

హైద్రాబాద్, జూన్ 30

ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సభ జనరల్ సెక్రెటరి యిలా ప్రకటిస్తున్నారు:

1960 జులై 2వ తేదీన (శనివారం) సాయంత్రము 3 గంటలకు ఆర్యవైశ్య భవనము ఫీల్కానాలో బీదపిల్లలకు పుస్తకములు పంచబడును. పాఠశాల దరఖాస్తుదారులు, సంరక్షకులు, తమ పిల్లలను వెంట తెట్టుకొని పై వ్రాసిన తేదీనాడు వచ్చి వాటిని పొందవచ్చును.

అస్పృశ్యతా నివారణ కృషికై బంగారు పతకాలు

ఖమ్మంజిల్లాలో 8 మందికి ప్రదానం

ఖమ్మం, జూన్ 30

అస్పృశ్యతను తొలగించడంలో గణనీయమైన సేవచేసిన ఇద్దరుకార్యకర్తలకు సాంఘికసేవాశాఖ ద్వారా రాష్ట్రప్రభుత్వం రెండు బంగారు పతకాల్ని బహూకరించింది.

అస్పృశ్యతా నివారణకే కొంత కృషిచేసిన మరి ఆరుగురికి కూడా పతకాలు బహూకరింపబడ్డాయి.

ప్రథమ బహుమతి పతకాలు శ్రీప్రకాశరెడ్డి (నిరిపురం), శ్రీశేలం సిద్ధారెడ్డి(ఎం.ఎల్. సి.)లు పొందారు.

రెండోబహుమతి పతకాలుపొందినవారు: శ్రీయుతులు అక్కినేని నర్సయ్య (కల్లూరు పంచాయత్ సమితి అధ్యక్షుడు), కొలిపాక కిషన్‌రావు, సంగిరెడ్డి, శాంతయ్య, ఆర్. శంకరయ్య.

ఖమ్మం ప్రిఎక్స్‌టెన్షన్ బ్లాక్ ప్రారంభోత్సవం సందర్భంగా జూన్ 19 న ఆర్థికమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి యీబహుమతుల్ని పంచారు.

నాగర్‌కర్నూలు బ్లాకులో మరనాగళ్ళతో సేద్యము

మహబూబ్‌నగర్, జూన్ 30

నాగర్ కర్నూల్ బ్లాక్‌లో మొదటి సారిగా ట్రాక్టర్లను ఉపయోగించి 3141 ఎకరాలను సేద్యంచేశారు. 3 వేల పైచిలుకు ఎకరాలలో జపాన్ పరిసాగును ప్రారంభించారు.

రైతులకు కొత్తగాబావులనుత్రవ్వుటకు, పాతబావులను మరమ్మతుచేయుటకు రూ. 80,000 లను మంజూరు చేశారు. దీనివలన కొంత అదనపు భూమి సేద్యమగును. 1402 సభ్యులతో ఎనిమిది సహకార సంఘాలను స్థాపించారు.

6 పాఠశాలలను కొత్తగా స్థాపించి ఒక దానిని బేసిక్ స్కూలుగా మార్చారు. గ్రామ నాయకత్వమును సమర్థవంతముగ నిర్వహించుటకై వారికి శిక్షణ నిప్పించుటకు ఏర్పాటు చేశారు.

గ్రామములలో మంచినీటి సౌకర్యాలను కల్పించుటకు 24 కొత్తబావులను నిర్మించారు. మరుగుదొడ్ల వసతి కల్పించారు.

బ్రిటన్‌లో చౌ పర్యటన

పరిస్థితి అనుకూలంకాదని సెల్విన్‌లాయడ్

లండన్, జూన్ 30

చైనాప్రధాని చౌఎన్‌లైని అధికారిక పర్యటనపై లండన్ రావలసిందిగా ఆహ్వానించాలని కార్మికపక్ష నాయకుడు జాన్ రాంకిన్ నిన్న బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరాడు. బ్రిటన్, చైనాలమధ్య సంబంధాలు చాల సజావుగా ఉన్నాయని అతడు పేర్కొన్నాడు.

విదేశాంగమంత్రి సెల్విన్‌లాయడ్ జవాబిస్తూ అలాంటిపర్యటన మంచిదే కావచ్చుగానీ ప్రస్తుత పరిస్థితుల్లో యీ పర్యటనకు అంత అనుకూలత ఉన్నదని తాను భావించడం లేదన్నారు.

రష్యాకు యు.ఎస్. లేఖ

నిరాయుధీకరణ ప్రతిపాదనలపై

వాషింగ్‌టన్, జూన్ 30

జనీవాలో జరిగే ప్రాక్ పశ్చిమ నిరాయుధీకరణ సంప్రదింపుల నుండి సోవియట్ రష్యా తన ప్రతినిధివర్గాన్ని ఉపసంహరించుకొనడం బాధ్యతారహితమైన చర్యఅనీ రష్యా ఈ వ్యవహారంలో తననిర్ణయాన్ని పునర్ ఆలోచించుకొనవలసినదనీ కోరుతూ యు.ఎస్. స్టేట్ డిపార్టుమెంట్ ఒక లేఖను వ్రాసినది.

7 వ కాలం తరువాయి

ఈ అపారధనాన్ని వెనుకబడ్డ దేశాల ప్రజల సముద్ధరణకు వినియోగించవచ్చు.

నిరాయుధీకరణ, ప్రపంచ శాంతి సాధనకు మీదేశం చేస్తున్న కృషిని మేము హర్షిస్తున్నాము.

అంతర్జాతీయ వ్యవహారాలలో ఐక్య కృషి

సోవియట్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విందులో భారత రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ప్రసంగం

మాస్కో, జూన్ 30

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాదు తమ గౌరవార్థం ఈవేళ మాస్కోలో ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ "మీదేశ నాయకులూ మాదేశనాయకుల మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడడం ఎంతో విశేషం. మీ విధానాలయొక్క మా విధానాలయొక్క స్వరూప స్వభావాలు తేడాగావున్నా ఉభయదేశాలకు సమానంగా వున్న లక్ష్యాలు అనేకం వున్నాయి" అన్నారు. మీవలెనే మేముకూడాసామాన్య ప్రజల శ్రేయస్సు కోసం కృషిచేస్తున్నాము. వారికి అనేక శతాబ్దాలుగా కనీస ఆర్థిక సదుపాయాలు లేనే లేవు. మీరుకొలది దశాబ్దాల క్రిందట ప్రారంభించినట్లే మేము యిప్పుడు పెద్దఎత్తున పారిశ్రామిక పురోభివృద్ధి కృషి ప్రారంభించాము. పాఠశాలవ్యవసాయ విధానాలను చక్కబరచి 40 కోట్ల ప్రజలకూ నూతన జీవిత అవకాశాలను కల్పించడానికి కృషిచేస్తున్నాము. ఈ సందర్భంలో మీ దేశం యొక్క అనేక యితర మిత్రదేశాల యొక్క సహాయాన్ని పొందాము.

అంతర్జాతీయ వ్యవహారాలలో నేమి, ఐక్యరాజ్య సమితిలో నేమి, వాటన్నిటికంటె ప్రపంచ శాంతి పరిరక్షణలోనేమి మీదేశ నాయకుల మధ్య మా దేశనాయకుల మధ్య సహకార సద్భావాలు పెంపొందుతున్నాయి.

ప్రపంచయుద్ధంవచ్చి, సర్వనాశనం జరుగకుండా రక్షించే మహత్తర ప్రత్యేకబాధ్యత మీదేశంవంటి గొప్ప దేశాలపైన వున్నది. ఆ బాధ్యత కడు గురుతరమయినది. సహనం, స్థిరసంకల్పం, నిరంతర కృషివల్లనే యుద్ధభయం తొలగిపోగలదు. దానిని సాధిస్తే ఆయుధాలకోసం వెచ్చిస్తున్న ధనకాలం చూడుడు.

సెంట్రల్ రైల్వే

ప్రకటన

ప్రస్తుతం 11 డౌన్, 12 అప్ మద్రాసు ఎక్స్‌ప్రెస్‌బండ్లుద్వారా బొంబాయి విటి-కుర్దువాడి మధ్య 9 డౌన్, 10 అప్ మద్రాసు మెయిల్ బండ్లుద్వారా కుర్దువాడి-వాడి మధ్య నడుస్తున్న రైళ్ళలోని డైనింగుకారు సర్వీసులు జులై 1 నుండి ఉపసంహరించుకోబడుతాయని యిందు మూలముగా ప్రజలకు తెలియజేయబడుతున్నది.

ప్రయాణికుల భోజన సౌకర్యాలు కళ్యాణ్, పూనా, ధోండ్, కుర్దువాడి, షోలాపూర్, మట్టి, వాడి స్టేషనులలోని రిఫ్రెష్‌మెంట్ రూమ్సులో ఏర్పాటుచేయబడినవి.

నేడే చూడండి!

మోడరన్ థియేటర్స్:

'సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి'

తా: దేవిక, గిరిజ, కాంతారావు, గుమ్మడి.

నూర్ మహల్

అంబరుపేట

ఆటలు: 3-15, 6-15, 9-30.

(Nima)

నేడు మ॥ 12-00 గం॥ జమ్‌ఖుద్‌లో ప్రారంభం

అసమాన ఘట్టములతో నిండిన అత్యుత్తమ గాథాచిత్రము
గేవాకలర్ నృత్యభంగిమలతో మిమ్ముల ఆకర్షించు ఉత్తమ చిత్రము

అలంకార్ చిత్రా సమర్పించు

సర్‌హద్

తా: దేవానంద్, సుచిత్రాసేన్, రాగిణి, అన్వర్, సజ్జన్, లలితాపావర్ అండ్ ధుమల్.

దర్శకత్వం: శంకర్ ముఖర్జి.

సంగీతం: సి. రామచంద్ర.

జమ్‌ఖుద్ - హైద్రాబాద్.

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-00, 3-00, 6-15, 9-45 గం॥

అశోక్ హైద్రాబాద్. ప్యారడైజ్ (పర్‌కండిషన్‌డ్) సికింద్రాబాద్.

శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-00, 6-15, 9-45 గం॥

(Trupix) చిత్రకళాపిక్చర్స్ విడుదల.

నేడే మ॥ 2-00 నుండి మహత్తరమైన విడుదల

సంఘముయొక్క సాంఘికజీవనములో తరచు కలహములకు దారితీయు కారణముల చిత్రించిన ఉత్తమ కథావస్తువు.

తిరుమల పిక్చర్స్ సమర్పించు

సమాజం

తారాగణం:
రాజసులోచన
గిరిజ
జగ్గయ్య
రేలంగి
ఆర్. నాగేశ్వరరావు
నాగయ్య
గుమ్మడి
సి. ఎస్. ఆర్.
పేకేటి
మరియు
లక్ష్మి

దర్శకత్వం: అడ్డాల నారాయణరావు

సంగీతం: అశ్వద్ధామ.

సాగర్ హైద్రాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్ మార్కండేయ వరంగల్

ఆటలు: 2-00, 6-00; మరియు 9-45 గం॥

(Trupix) —భ్రమ్రియా విడుదల.

10వ దిగ్విజయ సంయుక్తవారం.

ఫిల్మాలియా వారి

లాజిన్ సిమ్లా

తా: జాయ్‌ముఖర్జీ, సాధన, అజ్రా, కిషోర్‌సాహు, శోభన్‌సమర్థ్.

ప్యాలెస్ హైద్రాబాద్. అజంతా సికింద్రాబాద్.

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(Trupix) చిత్రకళా పిక్చర్స్ విడుదల.

8 వసంయుక్త వారము

ఆంధ్ర ప్రదేశ్ అంతటా విజయభేరి మ్రోగించు చున్నది.

జగపతి పిక్చర్స్ వారి

అన్నపూర్ణ

తా॥ జమున, జగ్గయ్య, గుమ్మడి, గిరిజ, రేలంగి, రమణారెడ్డి.

కమల్ చిత్రా హైద్రాబాద్. రాజరాజేశ్వరి సికింద్రాబాద్. వరంగల్.

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥

(Nima) శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N. NarothamReddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda printing Press Hyderabad A. P.